Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

మంగళవారం, 18 మార్చి, 2025



## నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే: ఎమ్మెల్యే గూడెం

**కాంగ్రెస్ సభ్యత్వం లేకుండానే ఫిరాయింపు ఎలా?.. సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశా**

**బీఆర్ఎస్ సభ్యత్వ రుసుం రూ. 5వేలు చెల్లిస్తున్నా.. అభివృద్ధి పనుల కోసం సీఎంను కలిస్తే..**



పటాన్‌చెరు, మార్చి 19: తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ సభ్యత్వం కింద ప్రతీ సంవత్సరం రూ.5వేలు చెల్లిస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంను కలిస్తే పార్టీ ఫిరాయించానంటూ వక్రీకరించారని చెప్పారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్‌ద్వారా తెలియజేశానన్నారు. సీఎం సమక్షంలో మహిపాల్‌రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కథనాలు వెలువడ్డాయి. దీంతో పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ఆయనపై - మిగతా 2వ పేజీలో

ఎస్సీ సంక్షేమం 40,232 కోట్లు | పంచాయతీరాజ్ శాఖ 31,605 కోట్లు | వ్యవసాయ శాఖ 24,439 కోట్లు



## మొత్తం రూ.3,04,965 కోట్లు

### యువత సహా అన్ని వర్గాల మేలే లక్ష్యంగా కేటాయింపులు..

**సంక్షేమానికి రికార్డు స్థాయిలో రూ.1.04 లక్షల కోట్లు**

**గ్యారంటీ హామీలకు రూ.56 వేల కోట్లు.. అభివృద్ధి పనులకు రూ.36,504 కోట్లు**

**ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, విద్యుత్ రాయితీలకు నిధుల పెంపు**

**రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరి జలవికాసం, సోలార్ గ్రామం, నగరాభివృద్ధి పథకాలు**

# సంక్షేమం బాట

**హైదరాబాద్:** ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతీయ, అంత ర్జాతీయ పరిణామాలు, అప్పులు, ఆకాంక్షలను పరిగణ నలోకి తీసుకుని రూపొందించిన వార్షిక పద్దులో రైతులు, యువత, పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి భారీగా నిధులను కేటా యించింది. సాగుకు వెన్నుద న్నుగా నిలిచే ప్రయత్నం చేసింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యతలు నిర్ణయించి... వాటికి నిధులు కేటా యించింది. పేదలకు గూడు కల్పించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తా మనే భరోసా నిస్తూ రికార్డు స్థాయిలో కేటాయింపులు చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లకు అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి పూర్తి 12 నెలల ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను బుధవారం శాసనసభ లో ప్రవేశపెట్టింది. గతేడాది ఫిబ్రవరిలో ఓటాన్ ఎకౌంట్, తర్వాత జులైలో మిగిలిన తొమ్మిది నెలలకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

**మొత్తం వార్షిక పద్దులో 34.21% సంక్షేమ పథకాలకే...**

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం ఆదాయం రూ.3.04 లక్షల కోట్లలో అత్యధికంగా 34.21% అంటే రూ. 1,04,329 కోట్లను సంక్షేమ పథకాలకే కేటాయించింది. వీటిలోనూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీ హామీల అమలుకు సంబంధించిన తొమ్మిది పథకాలకు ఏకంగా రూ. 56,084 కోట్లు దక్కాయి. ప్రస్తుత ఏడాదికి ఇవే గ్యారంటీ హామీలకు రూ.47,167 కోట్లు కేటాయిం చగా వచ్చే ఏడాదికి మరో రూ.8,917 కోట్లు పెంచ డం గమనార్హం. ఇక అభివృద్ధి ఫథకాలకు... ప్రధానం గా మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద రూ.36,504 కోట్లు ఖర్చు చేయను న్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ఆదాయం మొత్తం రూ.3,04,466.55 కోట్లు ఉంటుందని, అయితే, రూ.498.45 కోట్లు అధికంగా వ్యయం ఉంటుందని ప్రభుత్వం వివరించింది. రాష్ట్ర ఆర్థిక ద్రవ్యలోటు రూ.54,009.74 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. అంటే అంచనా వేసిన వ్యయంకన్నా ఆదా యం రూ.54,009.74 కోట్లు తక్కువగా వస్తుంది. ఈ ఆర్థిక ద్రవ్యలోటును పూడ్చుకునేందుకు దాదాపు రూ.69,639 కోట్లను కొత్తగా రుణాలుగా సేకరించ నుంది. వీటిని కలిపినా నికరలోటు రూ.498.45 కోట్లు ఉంటుందని వివరించింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు సరఫరా తదితర ప్రధాన పథకాలకు నిధులను పెంచింది. గతంలో రైతుభరోసాకు రూ.15 వేల కోట్లు ఇవ్వగా వచ్చే ఏడాది రూ.18 వేల కోట్లకు పెంచుతున్నట్లు తెలి పింది. ఇందిరమ్మ ఇళ్లకు రూ.12,571 కోట్లను కేటా యించింది. కొత్తగా రాజీవ్ యువ వికాసం, ఇందిరా గిరి జలవికాసం, సౌరవిద్యుత్ గ్రామం, నగరాభివృద్ధి పథకాలను వచ్చే - మిగతా 2వ పేజీలో

> తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి కట్టబెట్టిన అధికారాన్ని ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టబోం. అధికార పీఠాన్ని హోదాగా భావించకుండా, ప్రజల జీవన స్థితిగతులను పెంచే, మార్పు తెచ్చే బాధ్యతగానే భావిస్తున్నాం. పౌరులకు నిత్యం జవాబుదారీగా ఉంటున్నాం. విస్తృత ప్రజాప్రయోజనాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం. దశాబ్దకాలం వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక అరాచకత్వంతో కూడిన పాలనతో ఛిద్రమైన తెలంగాణను, ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెడుతూ, రాష్ట్ర తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని మా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. తెలంగాణను ఔషధ, బయోటెక్నాలజీ, విద్యుత్ వాహనాలు, పునరుత్పాదక శక్తి రంగాలలో ప్రపంచ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో సేవా రంగం అత్యధిక కొత్త ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా కొనసాగుతోంది. సాఫ్ట్‌వేర్ రంగంలో హైదరాబాద్ అగ్రగామిగా నిలిచింది. - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### తెలంగాణ బడ్జెట్ సమగ్ర స్వరూపం (అంకెలు రూ.కోట్లలో)

| అంశం | 2023-24 వాస్తవ గణాంకాలు | 2024-25 సవరించిన అంచనా | 2025-26 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| 1. రెవెన్యూ రాబడులు | 1,69,293.36 | 2,02,107.69 | 2,29,720.62 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 23,742.04 | 27,050.25 | 29,899.77 |
| పన్ను ఆదాయం | 1,11,798.13 | 1,29,406.75 | 1,45,419.58 |
| పన్నేతర ఆదాయం | 23,819.50 | 25,814.54 | 31,618.77 |
| గ్రాంట్లు | 9,933.68 | 19,836.15 | 22,782.50 |
| 2. మూలధన వసూళ్లు | 61,496.01 | 64,501.00 | 74,645.92 |
| బహిరంగ మార్కెట్ రుణాలు | 49,618.00 | 56,940.00 | 64,539.00 |
| కేంద్రం నుంచి రుణాలు | 1,948.34 | 2,500.00 | 4,000.00 |
| ఇతర రుణాలు | 910.22 | 1,000.00 | 1,000.00 |
| డిపాజిట్లు తదితరాలు | 8,984.18 | 4,000.00 | 4,000.00 |
| రుణాలు, అడ్వాన్సులు | 35.97 | 61.00 | 1,106.92 |
| (1+2) మొత్తం రాబడులు | 2,30,789.50 | 2,66,708.69 | 3,04,466.55 |
| రెవెన్యూ వ్యయం | 1,68,514.09 | 1,96,218.98 | 2,26,982.29 |
| అందులో వడ్డీల చెల్లింపు | 24,347.19 | 17,729.77 | 19,369.02 |
| మూలధన వ్యయం | 43,917.62 | 33,087.85 | 36,504.45 |
| రుణాలు, అడ్వాన్సుల చెల్లింపు | 6,860.77 | 19,626.32 | 21,350.55 |
| పాత బాకీల చెల్లింపు | 9,341.17 | 13,117.60 | 15,848.20 |
| కేంద్ర రుణాల చెల్లింపు | 324.70 | 397.66 | 440.85 |
| ఇతర రుణాల చెల్లింపు | 2,852.93 | 3,486.10 | 3,738.66 |
| మొత్తం వ్యయం | 2,31,825.37 | 2,66,034.51 | 3,04,965.00 |

(నోట్: మొత్తం రాబడులు, వ్యయం.. రిజర్వు బ్యాంకు నుంచి తీసుకునే రూ.100 కోట్ల చేబదుళ్లతో కలిపి)

## 40% కమీషన్ల బడ్జెట్

### గ్యారెంటీల పాతర.. అబద్ధాల జాతర

రేవంత్ రంకెలు.. బడ్జెట్‌లో గారడీ అంకెలు
ఉద్యోగాలు కేసీఆర్‌వి.. కాగితాలు కాంగ్రెస్‌వి
పీఆర్సీ ధ్యాస లేదు.. నోటిఫికేషన్ల ఊసు లేదు
రేవంత్ పాలనా వైఫల్యానికిది నిలువుటద్దం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



2వ పేజీలో

## భట్టిది ఝూటా బడ్జెట్

ప్రసంగం నిండా అబద్ధాలు.. మహిళా రుణాల పేరిట మోసం
రుణమాఫీపై సర్కారు డొల్లతనం.. మహాలక్ష్మికి ఎగనామం..
తులం బంగారానికి మంగళం.. బడ్జెట్‌పై హరీశ్ నిప్పులు

మిగతా 2వ పేజీలో

## దున్నపోతు పాలు పిండినట్లుంది!

గ్యారెంటీలు గాలికి..
బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి



2వ పేజీలో

## ఓం భూం.. బుష్..

కేటాయింపులకు, ఖర్చులకు పొంతనే లేదు..
అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం
బీసీ కులాల సంక్షేమం ఏది?
బడ్జెట్ పై బండి సంజయ్



మిగతా 2వ పేజీలో

## ఉస్మానియా ఉద్రిక్తం

నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
రాస్తారోకో.. అరెస్టులతోఅట్టుడికిన వర్సిటీ క్యాంపస్
ప్రభుత్వ దిష్టిబొమ్మ, బడ్జెట్ ప్రతుల దహనాలు
ఏబీవీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ
ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన విద్యార్థి జేఏసీ నేతలు
సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనికి పీహెచ్‌డీ స్కాలర్స్ వినతిపత్రం
నేడు ఓయూ బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు

2 లో



వాయిస్ టుడే
జనాగ్రహం - మనోగ్రహం
హైదరాబాద్
గురువారం, 20 మార్చి, 2025

# దున్నపోతు పాలు పిండినట్లుంది!



**హైదరాబాద్, మార్చి 19:** రాష్ట్ర బడ్జెట్ దున్నపోతుకు పాలు పిండినట్లుందని కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అంచనాలు భారీ.. కేటాయింపులు, అమల్లో మాత్రం సారీ అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసిందని అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన చేశారని అన్నారు. సర్కారు అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపైనుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసిందన్నారు. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారని అన్నారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందన్నారు. 2024ు25 బడ్జెట్‌లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారని.. కానీ సవరించిన అంచనాల్లో.. రూ.5వేల కోట్లు తగ్గించి.. రూ.53,665 కోట్లుగా వెల్లడించారని తెలిపారు. దాదాపు 8.5% శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయన్నారు. దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 2025-26 సంవత్సరానికి గానూ రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారని.. ఇందులో ఏ మేరకు లెక్కలు పెంచారో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని పెంచి దాని ద్వారా ఆదాయం పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టడం దురదృష్టకరమన్నారు. 2024ు25లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు.. ఈసారి బడ్జెట్‌లో.. రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోందని.. ఇదంతా చూస్తే రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసేలా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ప్రతిచోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12% ఎక్కువగా చూపిస్తున్నారని తెలిపారు. రైతులు, యువతను, విద్యార్థులు ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో 60వేల కోట్ల అప్పులు తీసుకుంటామని చెప్పి.. లక్షన్నర కోట్ల అప్పులు తీసుకున్నారని.. ఇప్పుడు రూ.74 వేల కోట్ల అప్పు తీసుకుంటారని.. అంటే ఇది మొత్తం అప్పు రూ. 2.25 లక్షల కోట్లు దాటిపోతుందన్నారు. అప్పుల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీరును తలదన్నేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ బడ్జెట్లో రాష్ట్రప్రభుత్వం 12% మాత్రమే అభివృద్ధికి కేటాయించడం శోచనీయం.. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడితే, రాష్ట్ర ఆదాయం తగ్గుతుంది.. ఆదాయం తగ్గితే రాష్ట్రం నష్టపోతుంది.. అని ఆయన తెలిపారు. గత బడ్జెట్‌లో రెవెన్యూ అంచనాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులకు ఏమాత్రం సంబంధం లేదని బడ్జెట్ నిరూపించిందన్నారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయకుండా తప్పించుకుటోందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన ఈ బడ్జెట్ ను బీజేపీ పూర్తిగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

# ఓం భూం.. బుష్..

**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. అబద్ధాల్లో, అంకెల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్ ను కాంగ్రెస్ మించిపోయిందంటూ ధ్వజమెత్తారు. అంతా 'ఓం భూం.. బుష్' అంటూ సెటైర్లు వేశారు బండి సంజయ్. ఆరు గ్యారెంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు. గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు. కేటాయింపులకు, ఆచరణకు పొంతనే లేని బడ్జెట్. మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్థ సర్కారని తేలిపోయింది. విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణం. అభయ హస్తం కాదు....మహిళల పాలిట శూన్య హస్తమని నిరూపించిన బడ్జెట్. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదు. వృద్ధుల పెన్షన్ పెంపును గాలికొదిలేసిన బడ్జెట్. విద్యార్థుల భవిష్యత్తును చిదిమే బడ్జెట్ ఇది. రైతుకిచ్చిన హామీలన్నీ హుష్ కాకి.. గోబెల్స్ ను మించిన అబద్దాల కోరులు కాంగ్రెస్ నేతలు. ఇచ్చిన హామీలను నెలబెట్టుకునే మోదీ సర్కార్ తో గోబెల్స్ ను మించి అబద్దాలు కోరు కాంగ్రెస్ కు పోలికా?, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది' అన్నారు... ఇంకా బండి సంజయ్ ఏమన్నారంటే..

**కేటాయింపులకు, ఖర్చులకు పొంతనే లేదు..**

ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇది. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైంది. మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ ఉంది. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోంది.

**కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదు**

బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదు. గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్‌లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు.

**బీసీ కులాల సంక్షేమం ఏది?**

కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయిం పుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటు. తెలంగా ణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు.

# నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే: ఎమ్మెల్యే గూడెం

(మొదటి పేజీ తరువాయి)

అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ నాయకత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరికపై యూ టర్న్ తీసుకున్న మహిపాల్‌రెడ్డి సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఏనాడు పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా శాసనసభలో ఓటు వేయలేదని, పార్టీ విప్‌ను ధిక్కరించలేదని ఆయన తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలిసినప్పటి ఫొటోల ఆధారంగా పార్టీ ఫిరాయించానని చెప్పడం సరికాదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోకుండానే పార్టీ మారినట్లు ఎలా చెబుతారని ప్రశ్నించారు. ఈ అంశాలన్నింటినీ పొందుపరుస్తూ తాను వ్యక్తిగతంగా సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్ ద్వారా విన్నవించానని మహిపాల్‌రెడ్డి తెలిపారు.

# సంక్షేమం బాట

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించడానికి నిధులిచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు సాయం చేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6వేల కోట్లను కేటాయించింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈ పథకం కింద లబ్ధిదారులకు నిధుల మంజూరు పత్రాలను అందజేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఎంపిక చేసిన గ్రామంలోని మొత్తం ఇళ్లకు, తాగునీటి బోర్లు, వీధిదీపాలతో సహా అన్నింటికీ సౌరవిద్యుత్‌ను అక్కడే ఉత్పత్తి చేసి వినియోగించేలా 'సౌర గ్రామం' పథకాన్ని అమలు చేయడానికి రూ.1,500 కోట్లు కేటాయించింది. ఇది కూడా రాష్ట్రంలో కొత్త పథకం అని ఇంధనశాఖ వర్గాలు తెలిపాయి. మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్తగా 'నగరాభివృద్ధి' పథకాన్ని ప్రారంభించడానికి రూ.1000 కోట్లను బడ్జెట్‌లో తొలిసారి కేటాయించింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాథమ్యాలు నిర్ణయించి రూ.23,373 కోట్లను కేటాయించింది.



**పన్నుల ద్వారా రాబడి పెంపు**

పన్నుల వసూళ్ల ద్వారా ప్రస్తుత ఏడాదిలో రూ.1,29,406.75 కోట్లు రాగా వచ్చే ఏడాది అంతకన్నా మరో రూ.16,012.83 కోట్లు పెరిగి మొత్తం రూ.1,45,419.58 కోట్లు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. పన్నుల వసూళ్లలో లోపాలను సవరించడం ద్వారా ఆదాయం గణనీయంగా పెంచాలని సంబంధిత శాఖలను ఆదేశించింది. ఇసుక విక్రయాల విధానంలో ఉన్న లోపాలను సవరించడంతో నెల క్రితంతో పోలిస్తే ఇప్పుడు రోజుకు రూ.కోటిన్నర ఆదాయం పెరిగినట్లు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. మద్యం అమ్మకాలపై వ్యాట్, ఎక్సైజ్ సుంకం వేర్వేరుగా వసూలు చేస్తున్నారు. ఎక్సైజ్ సుంకంగా ఈ ఏడాది రూ.20,298.89 కోట్లు వస్తాయని అంచనా వేస్తే ఏకంగా రూ.25,617.53 కోట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది రూ.27,623.36 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేసింది. పెట్రోలు, మద్యం అమ్మకాలపై వసూలు చేసే వ్యాట్ కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తోంది. శాఖలన్నింటిలో పన్నుల వసూళ్లలో లోపాలను సవరించడంతోపాటు, ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలతో మరో రూ.16,012.83 కోట్లు పన్నుల వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం నమ్మకంగా ఉన్నట్లు సమాచారం.

**భూముల అమ్మకాలు, మద్యం దుకాణాల వేలం**

బడ్జెట్‌లో చూపిన మరో కీలక పద్దు పన్నేతర ఆదాయం కింద చూపిన రూ.31,618.77 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యల ద్వారానే ఈ ఆదాయం వస్తుంది. ప్రధానంగా భూముల అమ్మకాలపై రూ.20 వేల కోట్లకు పైగా రావచ్చని అంచనా వేస్తోంది. మద్యం దుకాణాలను ప్రతి రెండేళ్లకోసారి వేలం వేస్తారు. ఈ వేలం ప్రక్రియను వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్వహించాల్సి ఉందని, వీటిద్వారా రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకు రావచ్చని అంచనా. ఇక స్థలాలు, భవనాల క్రమబద్ధీకరణ ద్వారా మరికొంత కలిపితే.... పన్నేతర ఆదాయం మొత్తం రూ.31,618.77 కోట్లు రావచ్చని అంచనా.

**వైద్యం, ఆరోగ్యం**

12,393 ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, అప్పులు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన వార్షిక పద్దులో రైతులు, యువత, పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి భారీగా నిధులను కేటాయించింది. సాగుకు వెన్నుదన్నుగా నిలిచే ప్రయత్నం చేసింది. సుదీర్ఘకాలం పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యతలు నిర్ణయించి... వాటికి నిధులు కేటాయించింది.

| రెవెన్యూ వ్యయం | మూలధన వ్యయం |
|---|---|
| 2,26,982 | 36,504 |

నికర లోటు: 498

| ద్రవ్యలోటు | రెవెన్యూ మిగులు |
|---|---|
| 54,009 | 2,738 |

(గణాంకాలు రూ.కోట్లలో)

ప్రాధాన్య పథకాలకు కేటాయింపులు ఇలా.. (రూ.కోట్లలో)

| పథకం | కేటాయింపు |
|---|---|
| రైతు భరోసా | 18,000 |
| చేయూత | 14,861 |
| ఇందిరమ్మ ఇళ్లు | 12,571 |
| మహాలక్ష్మి (ఆర్టీసీ) | 4,305 |
| స్కాలర్‌షిప్‌లు, స్టైపెండ్‌లు | 4,452 |
| కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ | 3,683 |
| బియ్యం రాయితీ | 3,000 |
| యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు | 2,900 |
| గ్యాస్ రాయితీ (మహాలక్ష్మి పథకం) | 723 |
| గృహజ్యోతి (200 యూనిట్ల విద్యుత్తు) | 2,080 |
| సన్నవడ్లకు బోనస్ | 1,800 |
| రాజీవ్ ఆరోగ్యశ్రీ | 1,143 |
| డైట్ కళాశాలలు | 2,659 |
| రైతు బీమా | 1,589 |
| విద్యుత్తు రాయితీ | 11,500 |
| పారిశ్రామిక రాయితీలు | 1,730 |
| రాజీవ్ యువ వికాసం | 6,000 |
| ఇందిరమ్మ ఆత్మీయ భరోసా | 600 |
| గ్రామాల్లో సోలార్ విద్యుత్తు | 1,500 |
| గ్రీన్ ఎనర్జీ ప్రమోషన్ | 1,000 |
| పర్యాటక ప్రాజెక్టులు | 721 |
| వర్సిటీల్లో మౌలిక సదుపాయాలు | 500 |

# 40 శాతం కమీషన్ల కాంగ్రెస్

**హైదరాబాద్, మార్చి 19:** అసెంబ్లీ ఎన్నికల ముందు అఫిడవిట్లు ఇచ్చి..దేవుళ్ల మీద ఒట్టేసి మరీ ఓట్లేయించకున్న కాంగ్రెస్, బడ్జెట్ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు పాతరేసిందని, అసెంబ్లీ బడ్జెట్ ప్రసంగంలో అబద్ధాల జాతర నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్ని రంగాలను దివాలా తీయించి ప్రతివర్గానికీ వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఇది కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని, కష్టాలు తెచ్చేదని విమర్శించారు. బుధవారం శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందంతో కలిసి కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పక్కనబెట్టి, మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఢిల్లీకి మూటలు పంపడంపైనే దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. ప్రజలను కష్టాల్లో ముంచుతూ పార్టీ కార్యకర్తలకు మాత్రం ప్రజాధనాన్ని దోచిపెట్టే కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. పంటలు ఎండిపోయి అన్నదాతలు.. కడుపులు నిండక గురుకులాల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సర్కారు మాత్రం అందాల పోటీల పేరిట ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. శాసనసభలో ప్రతిపక్షాలపై రంకెలు వేసిన రేవంత్‌రెడ్డి, బడ్జెట్‌లో అంకెల గారడీతో ప్రజలను మోసం చేశారని నిప్పులు చెరిగారు. 20 శాతం కమీషన్లను 40 శాతానికి పెంచుకొనేందుకే బడ్జెట్‌లో తప్పుడు లెక్కలు చెప్పారని కేటీఆర్ ఆక్షేపించారు. ఫ్రీబస్సుతో ఇబ్బందులు పడుతున్న 8 లక్షల మంది ఆటోకార్మికుల గురించి ప్రస్తావించకపోవడం బాధాకరమని వాపోయారు. 100 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నా సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ఆటోకార్మికుల సంక్షేమ బోర్డుకు అతీగతీలేకుండా పోయిందని చెప్పారు.

**కులగణనలో బీసీలకు మోసం**

ఉద్యోగులకు 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి కేసీఆర్ న్యాయం చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఉద్యోగులకు పీఆర్సీతో పాటు 5 డీఏలు



ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాత్రం బడ్జెట్‌లో ఆ ఊసే మరిచిందని విమర్శించారు. కులగణన పేరిట బీసీల సంఖ్యను తగ్గించి పచ్చి మోసం చేసిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ హయాంలో ఫ్లై ఓవర్లు నిర్మించి..రోడ్లు వేయించి అందంగా తీర్చిదిద్దిన హైదరాబాద్‌ను అధ్వానంగా చేసిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మొత్తంగా బడ్జెట్‌ను చూస్తే రేవంత్‌రెడ్డి అనుభవలేమి, పాలనావైఫల్యానికి నిలువుటద్దంలా కనిపిస్తున్నదని ఎద్దేవా చేశారు. యువ వికాసం ముసుగులో రూ. 6వేల కోట్లు కాంగ్రెస్ కార్యకర్తలకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నదని స్పష్టం చేశారు.

**మేతగా వరిపొలాలు**

కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం వల్ల వరిపొలాలు మేకలు, గొర్లకు మేతగా మారాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం రూ. 6 కోట్లు విడుదల చేయకపోవటం వల్ల దేవాదుల కింద రూ. 600 కోట్ల పంట నష్టం జరిగిందని చెప్పారు. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నదని వివరించారు. దేవాదుల పంపుల విషయంలో బీఆర్ఎస్ నిరసన తెలిపేదాకా ప్రభుత్వం నిద్రవీడలేదని, ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ సాక్షిగా ఆటో డ్రైవర్ల నుంచి అన్నదాతల దాకా అన్ని వర్గాల వారిని దగా చేసింది. ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఏమోగానీ ట్రిలియన్ డాలర్ల అప్పులు తేవడం ఖాయంగా కనిపిస్తున్నది. నమ్మి ఓటేసిన పాపానికి పింఛన్లు పెంచకుండా వృద్ధులను, దివ్యాంగులను, నెలకు రూ. 2500 ఇవ్వకుండా ఆడబిడ్డలను, స్కూటీలు ఇవ్వకుండా విద్యార్థినులను, పెట్టుబడి సాయం ఇవ్వకుం డా, రుణమాఫీ చేయకుండా రైతులను, ఆత్మీయ భరోసా ఇవ్వకుండా వ్యవసాయ కూలీలను.. మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్లను ఇవ్వకుండా గౌడన్నలను, రెండో విడత గొర్రెపిల్లలు ఇవ్వకుండా గొల్లకుర్మలను, రూ.12 లక్షల దళితబంధు ఇవ్వకుండా దళితులను ఇలా కోట్లాది మందిని నట్టేట ముంచింది.


> అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలకు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ అంటే కరోనా కంటే డేంజర్ అనే విషయం ప్రజలకు అర్థమైంది. 20 శాతం కమీషన్లను 40 శాతానికి పెంచుకొనేందుకే బడ్జెట్‌లో తప్పుడు లెక్కలు చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రూపుదిద్దుకున్న ప్రగతి రథ చక్రానికి కాంగ్రెస్ సర్కారు పంక్చర్ చేసింది. కేసీఆర్ హయాంలో నేతన్నల అభ్యున్నతికి రూ.1200 కోట్ల బడ్జెట్ పెడితే కాంగ్రెస్ కేవలం రూ. 370 కోట్లు కేటాయించి చేతులు దులుపుకొన్నది. - కేటీఆర్

# భట్టిది ఝూటా బడ్జెట్

**హైదరాబాద్, మార్చి 19:** అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమా ర్క ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా ఝూటా బడ్జెట్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. పవిత్రమైన శాసనసభలో రాజకీయ ప్ర సంగం చేసి పచ్చి అబద్ధాలు.. అతిశయోక్తులు చెప్పారని మండిపడ్డారు. బడ్జెట్ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు తిలోదకాలిచ్చారని దుయ్యబట్టారు. మహిళలకు ఏటా లక్ష కోట్ల వడ్డీలేని రుణాలిచ్చి కోటీశ్వరులను చేస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్‌రెడ్డి..కేవలం 5 లక్షల వరకే వర్తింప జేస్తూ జీవో ఇచ్చి మోసం చేశారని ఫైర్ అయ్యారు.

**సగం మంది రైతులకే రుణమాఫీ**

సగం మంది రైతులకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి అందరికీ పూర్తి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని హరీశ్ దుయ్యబట్టారు. కొంతమందికే చేసి మిగిలిన వారికి మొండిచెయ్యి చూపిందని మండిపడ్డారు. ఔటర్ రింగ్‌రోడ్డుకు భూసేకరణ విషయంలో గోల్‌మాల్ చేశారని, నిరుడి మాదిరిగానే ఉత్తర భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, దక్షిణ భాగానికి డీపీఆర్ చేస్తున్నామని ప్రతిపాదించడం సిగ్గుచేటని, 16 నెలల్లో ఒక్క ఎకరం కూడా సేకరించలేదని ధ్వజమెత్తారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూ కింద రూ. 32,618 కోట్లు పెట్టడాన్ని బట్టి చూస్తే యథేచ్ఛగా



భూముల పందేరానికి తెరలేపుతున్నట్టు అర్థమవుతున్నదని చెప్పారు. 15 నెలల్లో ఎంతమందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించారో చెప్పాలని డిమాండ్‌చేశారు.

**సబ్‌ప్లాన్ పేరిట బీసీలకు ధోకా**

సబ్‌ప్లాన్ తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ధోకా చేస్తున్నదదని హరీశ్ విమర్శించారు. ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి ప్రస్తుతం పైసా కూడా కేటాయించలేదని తెలిపారు. వాస్తవ విరుద్ధంగా సీఎస్ఎస్ ద్వారా కేంద్రం నుంచి రూ. 15,729 కోట్లు ప్రతిపాదిం చడం సత్యదూరమని వివరించారు.

# ఉస్మానియా ఉద్రిక్తం

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఆందోళనలు.. రాస్తారోకో లు.. దిష్టి'మ్మ, బడ్జెట్ ప్రతుల దహనాలు.. సంతకాల సేకరణ.. విద్యార్థి నాయకుల అరెస్టులతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ బుధవారం అట్టుడికింది. క్యాంపస్‌లో నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభు త్వానికి, వైస్‌చాన్స్‌లర్‌కు వ్యతిరేకం గా విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సర్క్యులర్‌ను వెనక్కు తీసుకునేలా వర్సిటీ యాజమాన్యాన్ని ఒప్పించాలని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌ను కలసి విద్యార్థి జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇదే డిమాండ్‌తో ఏబీవీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ శాతం నిధులు కేటాయించారని బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఓయూ లో 2018లో ప్రవేశం పొందిన పీహెచ్‌డీ స్కాలర్స్‌కు మరో ఏడాదిపాటు గడువు పొడింగించేలా వీసీతో మాట్లాడాలని సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతిపత్రం సమర్పింపంచారు.





# మున్నూరు కాపు సింహ గర్జనకు సిద్ధం కండి

## తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల తీర్మానం

హైదరాబాద్ బర్కత్‌పురలోని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ముఖ్య సమావేశం బుధవారం ఉదయం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బాధ్యులు ఒకే మాట మీద ఉండి హైదరాబాద్ నగరంలో మున్నూరు కాపు సింహ గర్జన జరపాలని ఏకవాక్య తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించిన ఏ ఒక్క మున్నూరు కాపు బిడ్డ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలపలేదని కొండా దేవయ్య అన్నారు. కులగణన లో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరగడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించి ఇంతవరకు బాధ్యులను గాని, ఒక్క రూపాయి నిధులు గాని కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్నూరు కాపుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపులు అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నారన్నారు. కానీ మున్నూరు కాపు సామాజిక నాయకులు మాత్రం తమ రాజకీయ ప్రయోజనాలకు మున్నూరు కాపులను వాడుకుంటున్నారన్నారు. పేదరికంలో ఉన్న మున్నూరు కాపులను ఆదుకునేందుకు సామాజిక వర్గంలోని అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు సామాజిక వర్గ అభివృద్ధి కోసం ముందుకు రావాలని కొండా దేవయ్య కోరారు. ఇటీవల జరిగిన కులగణనలో మున్నూరు కాపు జరిగిన అన్యాయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులు చైతన్యవంతమై ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఈ దశలో తమ శక్తి ఏంటో నిరూపించాలంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి అందరూ సమైక్యంగా ముందుకు కదిలి హైదరాబాదు నగర నడిబొడ్డున 10 లక్షల మందితో మున్నూరు కాపు సింహగర్జన నిర్వహించాలని అందరం చేయి చేయి కలిపి ముందుకు కదులుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులందరూ గ్రామస్థాయి నుండి మున్నూరు కాపులను చైతన్యపరిచి మరింత ముందుకు నడిచేందుకు సమాయత్తం చేయాలని ఈ సందర్భంగా కొండా దేవయ్య పటేల్ నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఆర్ వీ మహేందర్ కుమార్ ప్రధాన కార్యదర్శి జే వి ఆర్ సమన్వయ కమిటీ సభ్యులు చందు జనార్ధన్, కొత్త లక్ష్మణ్ పటేల్ తదితర 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు మున్నూరు కాపు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ఈ రోజు కార్యక్రమములో పాల్గొన్న అధ్యక్షులు అందరకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మార్చ్ 19(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఇందిరాగాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గోని అమ్మవారిని దర్శించుకున్నారు..అనంతరం గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు..అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెలించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్

కుత్బుల్లాపూర్ మార్చ్ 19(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీ కి ఏఐటీయూసీ నాయకులు పాలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుంది. దాని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుంది కనుక కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమైండు చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే జీతాలు చెలించాలని వారు డిమైండు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని వారు కోరారు.

## నిండు శాసనసభ సాక్షిగా ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్పింది

### కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మధ్యంతర, రెండు వార్షిక బడ్జెట్లను ప్రవేశపెట్టింది

### ఇది అంకెల గారడీ తప్ప,ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు కొత్తగా ఒరిగిందేమీ లేదు: ఎంపీ వద్దిరాజు ప్రకటన



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర స్పందన.. రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను మూడు కోట్ల నాలుగు వేల 965 కోట్ల (3,04,965)రూపాయల భారీ బడ్జెట్ ను ప్రతిపాదించింది. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో 20వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ కోసం బీసీలు గొంతెత్తి డిమాండ్ చేస్తే,అది పక్కన పెట్టి...11,405 కోట్లు మాత్రమే కేటాయించారు. నేతన్నల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేదని తేలిపోయింది,ఈ బడ్జెట్ లో కేవలం 371 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. కేసీఆర్ సుపరిపాలనలో దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అక్కాచెల్లెళ్లకు చీరలు,దుస్తులను అందజేసేవారు,ఇప్పుడా ప్రస్తావనే లేదు. దేవాదాయ శాఖకు కేవలం 190 కోట్లు మాత్రమే కేటాయించారు, దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేసీఆర్ 10ఏండ్లలో కొత్త జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, మండలాలు, లంబాడీ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందించారు. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా కళకళలాడిన తెలంగాణను కాంగ్రెస్ పాలకులు ఎండబెట్టి చోద్యం చూస్తున్నరు. బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలందరికి శుద్ధి చేసిన తాగునీరు ఉచితంగా అందితే,మహిళామణులు నీళ్ల కోసం బిందెలు పట్టుకుని క్యూ కట్టే దుస్థితి తలెత్తింది ఈ ఇందరమ్మ రాజ్యంలో నీళ్లు లేక పంట పొలాలు,హరితహారం మొక్కలు ఎండిపోయాయి. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు పింఛన్లు చేతికి రాక,పారిశుద్ధ్య, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, ఆశావర్కర్లు నెలల తరబడి జీతాలు అందక గోస పడ్తున్నరు. చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ఈ బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదు. మొత్తంగా ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆశలు,ఆకాంక్షలపై నీళ్లు చల్లింది.

## బీసీ రిజర్వేషన్లకు మొదటి ఘట్టం చారిత్రాత్మకం..

### ఆర్ కృష్ణయ్య పోరాట ప్రతిఫలం



హైదారాబాద్:- మార్చ్ 19బీ( వాయిస్ టూ డే) బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో బిల్లు పెట్టి ఆమోదించి, చట్టం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, కలిసి అభినందించి రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పగిడాల సుధాకర్ ముదిరాజ్ ధన్యావాదాలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పోరాట ఫలితమని నిరంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ద్వారా ధర్నాలు నిరసనలు మీడియా సమావేశాల ద్వారా రిజర్వేషన్ల కోసం పోరాడిన మా నాయకుడు యొక్క ప్రతిఫలము అని పగడాల సుధాకర్ ముదిరాజ్ అన్నారు.

# ఎంపీ వద్దిరాజు వైద్యారోగ్యంపై రాజ్యసభలో ప్రసంగం

వైద్యారోగ్యం, కుటుంబ సంరక్షణ భారతీయులందరి జీవితాలకు సంబంధించిన అతి ముఖ్యమైన అంశమని, ఆరోగ్య సంరక్షణకు పెట్టే ఖర్చు,ఇది మన ప్రజలు, మన సమిష్టి భవిష్యత్తుకు పెట్టుబడి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.రాజ్యసభలో బుధవారం వైద్యారోగ్య, కుటుంబ సంరక్షణ బడ్జెట్ పై జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ బడ్జెట్ కేటాయింపులు, సంఖ్యలు మాత్రమే విజయాన్ని నిర్వచించవని,ఈ నిధుల్ని ఆరోగ్య సంరక్షణ ఫలితాలలో నిజమైన మెరుగుదలగా భావించాల న్నారు.

వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు 99,859 కోట్లు కేటాయించడాన్ని అభినందిస్తున్నార్నారు. అయితే,ఇది ప్రపంచ ప్రమాణాల కంటే తక్కువగానే ఉందని,గతంలో పలు కమిటీల సిఫార్సుల కంటే కూడా తక్కువేనన్నారు. జాతీయ ఆరోగ్య ఖాతాల ప్రకారం 2021-22లో ఆరోగ్యంపై జీడీపీలో 1.8% ఖర్చు చేయడం జరిగిందని, 2017 జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం 2.5% ఖర్చు పెట్టాలని సిఫార్సు చేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఈ విషయంలో మనం పలు దేశాల కంటే కూడా వెనుకబడి ఉన్నామని చెప్పారు.ప్రజల ఆరోగ్య సంరక్షణకు అమెరికా వంటి బాగా అభివృద్ధి చెందిన దేశాలు మాత్రమే పెద్ద ఎత్తున ఖర్చు చేయడం లేదని, ఆసియా దేశాలైన థాయలాండ్ 3.6%, దక్షిణ కొరియాలు 5.4% కూడా ఖర్చు చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఇవి మన దేశం ఖర్చు చేస్తున్న దాని కంటే చాలా ఎక్కువ అని స్పష్టం చేశారు.

ఈవిధంగా మనం ప్రజల ఆరోగ్యంపై చాలా తక్కువ పెట్టుబడి పెడుతుండడం విచారకరమని ఎంపీ వద్దిరాజు వ్యాఖ్యానించారు. 2027 నాటికి ఆరోగ్యంపై పెట్టే ఖర్చును జీడీపీలో కనీసం 2.5%కి పెంచడానికి దశలవారీ విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సలహానిచ్చారు. సిబ్బంది కొరత కారణంగా దేశంలోని 22% ఆరోగ్య ఉప కేంద్రాలు,30% ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 36% కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు పని చేయడం లేదన్న విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ ఏడాది 10,000,వచ్చే ఐదేళ్లలో 75,000 మెడికల్ సీట్లను జోడించడానికి ప్రభుత్వం తీసుకున్న చొరవను ఎంపీ రవిచంద్ర అభినందించారు.కానీ, మెడికల్ సీట్లు తక్కువగా ఉన్న రాష్ట్రాలలో ఇంకా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సలహానిచ్చారు.



గ్రామీణ ప్రాంతాలలో సేవలందించడానికి గాను డాక్టర్లకు,సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 24/7 ప్రజలకు అవసరమైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. సీనియర్ సిటిజన్స్ కోసం చేపట్టిన "ఆయుష్మాన్ భారత్" కవరేజీని ఓపీడీ సంరక్షణ, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ,మానసిక ఆరోగ్య సేవల వరకు విస్తరించాలని కోరారు. ఆరోగ్య సంరక్షణకు సగటు మనిషి తన సంపాదనలో 50% ఖర్చు చేయాల్సి రావడమనేది అత్యంత ముఖ్యమైన సమస్యల్లో ఒకటని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఇది అమెరికాలో 17%, దక్షిణ కొరియాలో 20% మాత్రమేనని, లక్షలాది మంది భారతీయులకు అత్యవసర వైద్య సేవలు కావలసి వస్తే ఆర్థికంగా తలకు మించిన భారమవుతుందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. మన దేశంలో బీమా కవరేజ్ చాలా తక్కువగా ఉందని,30% మందికి కవరేజ్ అసలే లేకపోవడం విచారకరమన్నారు. పరిశోధనల కోసం ఆరోగ్య శాఖకు 3,901 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,గతేడాదితో పోలిస్తే 15% పెరగడం ఒక సానుకూల అంశమన్నారు.అయితే, పరిశోధనల కోసం తమ జీడీపీలో అమెరికా 0.65%, ఇంగ్లాండ్ 0.44% లతో పోల్చినట్టయితే మన దేశం 0.02% మాత్రమే ఖర్చు చేస్తుండడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావించారు.

మరింత బలమైన, ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణాన్ని ఆకాంక్షిస్తున్నానని, ఇందుకు గాను బీమాను మరింత విస్తృతం చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10ఏళ్ల పాలనలో వైద్యారోగ్య, లైఫ్ సైన్సెస్,ఫార్మా రంగాలలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సభలో వివరించారు. సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తులు సింహభాగం హైదరాబాద్ నుంచి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ సమీపాన శామీర్ పేట వద్ద జినోమ్ వ్యాలీలో ఈ కంపెనీలు పెద్ద సంఖ్యలో నెలకొని ఉన్నాయని, కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు మొట్టమొదటి వ్యాక్సిన్ "కోవాక్సిన్" ఇక్కడి భారత్ బయోటెక్ తయారు చేసిందని తెలిపారు.మన ప్రధాని నరేంద్రమోడీ కూడా ఈ సంస్థను దర్శించారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.

ఆ తర్వాతే పూణేకు చెందిన సిరమ్ సంస్థ కోవిషీల్డ్ ను రూపొందించిందని, దేశంలోని 1/3 ఫార్మా ఉత్పత్తులు హైదరాబాద్ నుంచే వస్తున్నాయని, మన దేశం నుంచి విదేశాలకు ఎగుమతయ్యే ఉత్పత్తుల్లో 1/5 వాటా హైదరాబాద్ లో తయారైనవేనని ఎంపీ వద్దిరాజు వివరించారు. 2023-24లో హైదరాబాద్ నుంచి 36,893 కోట్ల రూపాయల ఫార్మా ఉత్పత్తులను ఎగుమతి చేయడం జరిగిందన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు గాను కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇందులో భాగంగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరువలో ముచ్చర్ల,దాని పరిసరాలలో "ఫార్మా సిటీ"ని నెలకొల్పేందుకు 33వేల ఎకరాలు సేకరించి ఈ రంగంలో విశేష అనుభవం కలిగిన రాజ్యసభ సభ్యులు డాక్టర్ పార్థసారథి సలహాల మేరకు అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.అయితే, ఇప్పటి కాంగ్రెస్ పాలకులు ఫోర్త్ సిటీ పేరుతో దాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. కేసీఆర్ 10 ఏండ్ల సుపరిపాలనలో తెలంగాణ మెడికల్ హబ్ గా మారిందని, అవసరమైన వారందరికి వైద్యారోగ్య సేవలను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు 33 జిల్లాలలో మెడికల్,నర్సింగ్ కాలేజీలతో పాటు జనరల్ ఆస్పత్రులను నెలకొల్పారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

అలాగే, హైదరాబాద్ నలుమూలల,వరంగల్ నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించడం జరిగిందన్నారు. హైదరాబాద్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ దేశవిదేశాలకు చెందిన రోగులకు కూడా విశేష సేవలందిస్తున్నాయని ఎంపీ వద్దిరాజు వివరించారు.పాకిస్థాన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్,అఫ్ఘానిస్థాన్, ఉగాండా, జింబాబ్వే, జాంబియా తదితర దేశాలకు చెందిన రోగులు కూడా ఇక్కడకు వచ్చి సేవలు పొందుతుండడాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రాథమిక,ఉప ఆరోగ్య కేంద్రాలలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించారని, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి సేవలందించేందుకు జిల్లా కేంద్రాలతో పాటు పలు పట్టణాలలో "డయాలసిస్ కేంద్రాలను"ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.మాతాశిశు సంరక్షణకు అంగన్ వాడీల ద్వారా పోషకాహారాన్ని అందించడమే కాక, ప్రసూతి మహిళలను శిశువు,సహాయకులతో పాటు "అమ్మ ఒడి" వాహనాల ద్వారా క్షేమంగా వారి వారి ఇళ్లకు చేర్చడం జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.

# కూకట్‌పల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కృష్ణారావుపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**బాలానగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దర్శనం శాఖయ్య**

**ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు**



కూకట్‌పల్లి: మార్చ్ 19(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య మరియు ఎస్సీ సెల్ నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గంతో ఏమాత్రం సంబంధం లేని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఏ నాడు కూకట్ పల్లి ప్రజలకు సేవ చేసింది లేదని, కనీసం ఈ నియోజకవర్గంలో ఏ నాడు నివాసం లేదని, కేవలం రాజకీయాల కోసమే సోషల్ మీడియాలో నోటికొచ్చినట్లు వాగుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులపై బురద జల్లుతూ పబ్బం గడుపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. గత ముప్పయి ఐదు ఏళ్లకు పైగా ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం మొదలు కొని కూకట్ పల్లి నియోజకవర్గం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న మాధవరం కృష్ణారావుపై తప్పుడు కూతలు కూస్తే చూస్తూ ఊరుకోమని, నీలాంటి వాళ్ళు ఎందరో ఆయనపై అభాండాలు వేసి అభాసుపాలు కావడమే కాకుండా రాజకీయాల్లోనుంచి కనుమరుగయ్యారనే విషయం గుర్తిస్తే మంచిదని సూచన ప్రాయంగా హెచ్చరించారు. కాంగ్రెస్ నేత బండి (తొండి) రమేష్ చెప్పాడని ఏదో ఒకరకంగా ఏమ్మెల్యే పై విమర్శలు చేయడం, ఆధారాలు లేని అభాండాలు వేయడం వంటి చీప్ పాలిటిక్స్ చేసి ఏమీ సాధించలేరని, గతంలో ఎంపీ, నేటి ముఖ్యమంత్రి మొదలు కొని నాటి బీజేపీ అధ్యక్షుడు, నేటి కేంద్ర మంత్రి వరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఇక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని, నియోజకవర్గం సమస్యలపై ఏమాత్రం అవగాహన లేని వారు కేవలం తమ పబ్బం గడుపు కోవడానికి వసూళ్ల కోసం వారి ఉనికి కోసం చేసే ఆరోపణలను ఇక్కడి ప్రజలు ఎవరు నమ్మరని యుగంధర్ రెడ్డి గుర్తు పెట్టుకో ఇక మీదట నీవు నీ ఇంచార్జీ బండి రమేష్, మీ కాంగ్రెస్ నాయకులు నియోజక వర్గంలో చేసే అరాచకాలను వసూళ్లను బయట పెట్టి మీరు నివసించే నియోజక వర్గానికి తరిమి కొట్టే రోజు దగ్గర లోనే ఉందని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి నాయకులు లేరు కాబట్టి మీ లాంటి వలస నాయకులను అరువు తెచ్చుకున్నారని మాకు స్థానికంగా బలమైన నాయకత్వం ఉందని వలస నాయకులు జంపింగ్ జిలానీలైన మీ ఇద్దరు మీరు నివాసం ఉండే ప్రాంతంలో రాజకీయం చేసుకోండని, ఎమ్మెల్యే కృష్ణారావు కూకట్ పల్లిలో 35 ఏండ్లుగా సేవ చేస్తున్నారని, ఇప్పటికే ప్రజలు ఓటు ద్వారా చీ కొట్టినా మీకు బుద్ధి రాలేదని, మరోసారి కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తప్పుడు ఆరోపలు చేస్తే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరిస్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎన్వీ రత్నం, ఎడ్ల ప్రభాకర్, కృష్ణ, దగ్గుపాటి వెంకటేష్, పుట్టపాగ మధు, మల్లేష్, బి. సమేల్, నాగరాజు, జి. కృష్ణ, టి. అనురాధ తదితరులు పాల్గొన్నారు.



బోరబండ ఇఫ్తార్ దావత్ లో పాల్గొన్న బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసిఉద్దీన్ సతీమణి హబీబ సుల్తానా. కార్యక్రమంలో పాల్గొన్న.ఏజాజ్ బేగ్.. సాజిద్.. జావీద్. హుస్సేన్.. నబి ఇతరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా మహమ్మద్ అజామ్ నియమం

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు**



కుత్బుల్లాపూర్ మార్చ్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి బ్లాక్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించబడిన మహమ్మద్ అజామ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## సీసీ రోడ్డు పనులు ఆగిపోవడంతో శివానగర్ ప్రజల ఆవేదన వ్యక్తం స్పందించని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు



కుత్బుల్లాపూర్ మార్చ్ 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమై చాలా రోజులు కావస్తుందని పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ నాలుగు ఐదు సార్లు సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్ ని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని, డి . ఈ ని, డివిజన్ ఏఈ తో సూచించడం జరిగింది. కానీ శివానగర్ లో జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్ పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ఫోన్లు చేసి పనులు నిలిపివేయాలని కోరినారని అధికారులు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ కి తెలియజేయడం జరిగింది. కావున గాజులరామారం సర్కిల్ -26 డిప్యూటీ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి జగద్గిరిగుట్ట డివిజన్ లోని శివానగర్ లో సీసీ రోడ్డు పనులు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ జగన్ కోరినారు. సిసి రోడ్ పనులు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున జోనల్ కమిషనర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, డ్ర్. విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్, పెన్ను, పెన్సిల్, షార్ప్నర్, రబ్బర్, స్కేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ జడ్ పిహెచ్ ఎస్ హైస్కూల్ ప్రిన్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శ ధర్మేంద్ర నాయక్ (ధర్మా), చింతల బాబు, డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, మురళీకృష్ణ ముదిరాజ్, నర్సింగ్ రావు రాజన్న, వెంకటేష్, రాజు నాయక్ సాల్మన్ బాబు, జావీద్,సాయి, షబ్బీర్ సుమన్ నాయక్,సాయి కిరణ్,సాయి, ఆది గంగాధర్, పాల్గొన్నారు.





## బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జనగణలో కుల గణన చేపట్టాలి

హైదరాబాద్ : మార్చ్ 19 ( వాయిస్ టూ డే): కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనగణలో కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు విద్యా ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నేడు ఢిల్లీలో సమాజ్వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ ని. పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని. సురేష్ రెడ్డి ని. రేణుక చౌదరిని. నిరంజన్ రెడ్డిని. డీకే అరుణ ని. ఈటెల రాజేందర్‌తో నేడు బీసీ జాతీయ నేతలు ప్రతినిధుల బృందం భేటీ అయ్యి చర్చలు జరిపారు. ఈ ప్రతినిధి బృందంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ మినప్పూరి ఉదయనేత రక్షక దళ్ చైర్మన్ బోను దుర్గా నరేష్ ఆంధ్రప్రదేశ్ బీసీ అధ్యక్షులు విజయ్ రాఘవేందర్ బిక్షపతి నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం

**బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి దిక్సూచి**

**యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్**

**కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

కూకట్‌పల్లి, మార్చ్ 19(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయం కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుంది. ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్ధేశం చేసేలా ఉందని, రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని... ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయం అన్నారు. ఈ నేపథ్యంలో సవాళ్ళపై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుందని అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబుకు అభినందనలు తెలిపారు.

## క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ పరిధిలోని వివిధ చర్చిలకు మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగా రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై చర్యలు తీసుకోవడం అభినందనీయం

**తప్పుడు ప్రకటనలు ఇచ్చే సెలబ్రెటీలు అబద్దపు హామిలిచ్చే రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : సంగారెడ్డి జిల్లాలో నవభారత్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్ ప్రమోటర్ల పై చర్యలు తీసుకోవడం అభినందనీయమని తప్పుడు ప్రకటనలు ఇచ్చే సెలబ్రెటీలు అబద్ధపు హామిలిచ్చే రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరిగింది, నిత్యం ప్రజలు ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక విధాలుగా మోసపోతున్నారని డ్రగ్స్ గంజాయి సైబర్ క్రైం ల వల్ల ఆరోగ్యపరంగా ఆర్థికంగా నష్టపోతున్నారని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ప్రజలకువీటి పట్ల అవగాహన కల్పించాల్సిన సెలబ్రిటీలు రాజకీయ నాయకులు కూడా తప్పుడు ప్రకటనలతో తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నరని అటువంట్టి వారిపైన చర్యలు తీసుకునివ్యవస్థను అభివృద్ధి చేయాలని మెట్టుశ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది.

## సీఎం సహాయనిధి పేదల ఆరోగ్య పెన్నిధి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్ పల్లిబీ మార్చ్ 19(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ (118) ప్రాంతానికి చెందిన జి. రామకృష్ణ కు మంజూరైన రూ.60వేల చెక్కు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేసుకోగా రూ.60 వేల రూపాయలు మంజురు అయ్యాయి. అట్టి చెక్కులను బుధవారం బండి రమేష్ చేతుల మీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్, మధు గౌడ్, మేకల రమేష్, సునీల్ యాదవ్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# క్రమశిక్షణ, పట్టుదలను ఎన్ సీసీ పెంపొందిస్తుంది

## వీడ్కోలు సమావేశంలో జూనియర్లకు 'సీ' సర్టిఫికెట్ గ్రహీతల ఉద్బోధ




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్ సీసీ) అంటే కేవలం శిబిరాలు, పతకాల కంటే ఎక్కువని, ఇది క్రమశిక్షణ, పట్టుదల, గౌరవం యొక్క విలువలను పెంపొందిస్తుందని 'సీ' సర్టిఫికెట్ గ్రహీతలైన సీనియర్లు అభిప్రాయపడ్డారు. మూడేళ్ల ఎన్ సీసీ శిక్షణ పూర్తిచేసుకుని, 'సీ' సర్టిఫికెట్లు సాధించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విద్యార్థులకు జూనియర్లు బుధవారం చిరస్మరణీయమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సీనియర్ల అంకితభావం, విజయాలను మననం చేసుకుని, వారిని సగౌరవంగా సాగనంపడానికి దీనిని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, భావోద్వేగ ప్రసంగాలు, ప్రియమైన జ్ఞాపకాలను నిక్షిప్తంచేసి ప్రదర్శించిన వీడియో అందరినీ ఆకట్టుకున్నాయి. 'ఇది వీడ్కోలు కాదు. మీరు చేసిన అద్భుతమైన ప్రయాణాన్ని గుర్తుచేస్తుంది. విజయం ఎల్లప్పుడూ మిమ్మల్ని అనుసరిస్తుంది, మీ వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది' అనే సందేశంతో ఆ వీడియో ప్రదర్శన ముగిసింది. తొలుత, జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన ఈ వీడ్కోలు హృదయపూర్వక ప్రసంగాలు, నృత్యాలు, పాటలతో ఉర్రూతలూగించింది. ప్రతి అంశం క్యాడెట్ల అచంచలమైన అంకితభావం, క్రమశిక్షణ, ప్రతిభను చాటి చెప్పింది. గీతంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బయటకు వెళ్లే క్యాడెట్లకు మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది.

'ఇది కేవలం వీడ్కోలు కాదు, మీ కృషి, విజయాలు, మీరు అందించిన అమూల్యమైన వారసత్వానికి నివాళి. గణతంత్ర దినోత్సవ క్యాంపు (ఆర్డీసీ), యువత మార్పిడి కార్యక్రమం (వైఎల్పీ) ఐడీఎస్ఎస్ క్యాంపు, ఇండియన్ మిలిటరీ అకాడమీ, ఎస్ఎస్ బీ శిక్షణ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో గీతంకు ప్రాతినిధ్యం వహించారు. అంకితభావం, క్రమశిక్షణ ద్వారా విజయం సాధించవచ్చని మీరు మాకు చూపించారు. మీ వారసత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది' అని జూనియర్ విద్యార్థులు పలువురు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ వీడ్కోలు తమ నిబద్ధత, దృఢ సంకల్పం, త్యాగాలకు నిదర్శనమని, తమ సానుకూల వాతావరణాన్ని దాటి ముందుకు నడిపించిన పరివర్తనాత్మక ప్రయాణంగా ఎన్ సీసీని గురించి సీనియర్ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. బాధ్యత, నాయకత్వం, స్థితిస్థాపకతలను తమకు నేర్పిందని చెప్పారు. ఇది కేవలం శిబిరాలు, పతకాల కంటే క్రమశిక్షణ, పట్టుదల, గౌరవం యొక్క విలువలను పెంపొందించిందన్నారు. ఈ విలువలను స్వీకరించి, బాధ్యత తీసుకోవడానికి ఎప్పుడూ వెనకాడవద్దని జూనియర్లకు వారు ఉద్బోధించారు.

ఈ వేడుక ఎన్ సీసీ క్యాడెట్ ప్రయాణాన్ని నిర్వచించే అంకితభావం, బాధ్యత యొక్క శక్తివంతమైన జ్ఞాపకంగా నిలిచి, అందులో పాల్గొన్న వారందరిపై శాశ్వత ముద్ర వేసింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ తదితరులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.



## రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో హుండీ లెక్కింపు ఆదాయం 26,98,462.

పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ ప్రసిద్ధి కాంచిన శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో ఈవో లావణ్య ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ 103 రోజుల శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి స్వామివారి హుండీ ఆదాయం 26,98,462. మరియు అన్నదాన ఆదాయం122,434, మొత్తం దేవస్థాన 28,20,896, ఆదాయం వచ్చిందని తెలిపారు ఈ ఉండి లెక్కింపు కార్యక్రమం పర్యవేక్షించిన దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పి విజయలక్ష్మి దేవస్థానం %జుశీ% ఎన్ లావణ్య రెవిన్యూ అధికారి %ని%,సంతోష్ శర్మ,మరియు గ్రామ పెద్దలు, దేవస్థానం భక్తులు అర్చక సిబ్బంది మరియు భక్తుల సమక్షంలో ఉండి లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఈవో లావణ్య, పి విజయలక్ష్మి రెవెన్యూ అధికారి సంతోష్ శర్మ దేవాదాయ ధర్మాదాయ సిబ్బంది దేవస్థాన సిబ్బంది అర్చకులు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

**రెండు బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం సంతోషకరం..**

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్..**

**రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం..**

**రెండు బిల్లుల ఆమోదంలో సీఎం రేవంత్ ది చెరగని ముద్ర..**

**మాటలు కాదు చేతల్లో చూపిన మొనగాడు రేవంత్ రెడ్డి..**

**ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు సమన్యాయం.**

**ఈ బిల్లులకు సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాం..**

**నీలం మధు ముదిరాజ్..**

**రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..**

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ అగ్రనేతలు,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గార్ల చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని కొనియాడారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు.

## పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు, ఢిల్లికి మూటలు పంపే బడ్జెట్.....

### ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



సికింద్రాబాద్, మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడలా కుప్ప కూల్చిందని, ఇది పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదు ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అని ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ఆరోపించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ముఠా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు పొడిచిందని,ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్నా నే నని, అన్ని వర్గాలను మోసం చేసిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నామన్నారు. 6 గ్యారంటీ ల తోపాటు ఎన్నికల హామీలకు మంగళం పాడారని, ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరి ని మోసం చేశారని, మహిళలు, వృద్ధులకు ఇచ్చిన హామీల పై బడ్జెట్ లో ప్రస్తావనే లేదన్నారు. ఇది ట్రిలియన్ డాలర్ల అప్పు దిశగా ఉన్న బడ్జెట్ అని ట్రిలియన్ డాలర్ లో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియని ప్రభుత్వమని, ప్రజల కష్టాలు పైన ధ్యాస లేని బడ్జెట్ పరిపాలనకు చేతకాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని దుయ్యబట్టారు. హైదరాబాద్ మహా నగరాన్ని పెండింగ్ నగరంగా మారి పోయిందనీ, కరోనా కంటే డేంజర్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అసహనాన్ని వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఒక్క హామీ, నిరుద్యోగ భృతి గురించి ఒక్క మాట లేదన్నారు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్, కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి కాంగ్రెస్ ప్రభుత్వం అని రంకెలు కాదు రేవంత్ రెడ్డి అంకెలు ఎక్కడ ఎక్కడ పోయాయని ప్రశ్నించారు.



## ఆసక్తిగా విన్నాం..... బడ్జెట్లో మార్పు ఏమీ కనిపించలేదు

**బడ్జెట్లో పెన్షనర్స్ ఉద్యోగస్తుల ఊసే లేదు....... నిరుత్సాహానికి గురయ్యాం**

**స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ**

సికింద్రాబాద్, మార్చ్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): దాదాపు గంటన్నర సేపు సాగిన రాష్ట్ర బడ్జెట్ ఉపన్యాసాన్ని చాలా ఆసక్తిగా విన్నాం.. కానీ బడ్జెట్లో పెన్షనర్స్ ఉద్యోగస్తుల ఊసే లేకపోవడం నిరుత్సాహానికి గురిచేసిందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశం అనంతరం అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగరావు మాట్లాడారు. రైతులు విద్యారంగం, మహిళలు, యువత గురించి పలు విశేషణాలతో వ్యాఖ్యానాలు గుప్పించిన ఉపముఖ్యమంత్రి నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి లబ్ధి చేకూర్చిన ఫెన్షనర్స్ గురించి ఏ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు. బడ్జెట్లో రాజకీయ పరమైన విభేదాల మార్పు ఏమి కనిపించలేదని, గత ప్రభుత్వాల మాదిరిగానే ఆలోచన ధార కొనసాగిందని విమర్శించారు. 2025 26 బడ్జెట్లో పెన్షనర్స్ ఉద్యోగస్తుల ఉసే లేకపోవడం శోచనీయమని ప్రభుత్వం తన విధానం మార్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బి నర్సయ్య తోపాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : రంజాన్ పవిత్ర మాస సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మసీదు, మదర్సా లలోని ఇమామ్, మోజాం, సదార్ లుగా పనిచేస్తున్న వారికి ఈ రోజు కార్పొరేటర్ నివాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం ఇమామ్, మోజం, సదార్ గార్లకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ కానుకగా నూతన వస్త్రాలను కార్పొరేటర్ సోదరుడు మెట్టు యెల్లేష్ బహూకరించడం జరిగింది. ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ప్రతినిత్యం నమాజ్ నిర్వహిస్తూ, కటిక ఉపవాసం చేస్తూ జరుపుకునే పవిత్ర మాసంలో పటాన్చెరు డివిజన్ పరిధిలోని మసీదు మరియు మదర్సాలలో పనిచేసే ఇమామ్, మోజం, సదార్ సభ్యులు కు కు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, రంజాన్ తోఫాగా నూతన వస్త్రాలను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బహుకరిస్తున్నారని కార్పొరేటర్ సోదరుడు మెట్టు ఎల్లేష్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మసీదు,మదర్సా లలలోని ఇమామ్, మోజాం, సదార్ లు, ముస్లిం మత పెద్దలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైళ్లలో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు లోయర్ బెర్త్ కేటాయింపులో నిబంధనలు సడలింపు

సికింద్రాబాద్,మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి): సీనియర్ సిటిజన్లు, మహిళలు , దివ్యాంగుల కోసం లోయర్ బెర్త్ల కేటాయింపు కై భారతీయ రైల్వేలో అమలులోనున్న ప్రత్యేక నిబంధనలు సులభతరం చేశారు.సీనియర్ సిటిజన్లు, 45 ఏళ్లు పైబడిన మహిళలు , గర్భిణీ స్త్రీల కొరకు కేటాయించిన లోయర్ బెర్తులు,రాజధాని , శతాబ్ది వంటి రైళ్లతో సహా అన్ని మెయిల్,ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కోటాపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో ప్రశ్నకు సమాధానమిస్తూ, సీనియర్ సిటిజన్లు, మహిళలు , వికలాంగులకు లోయర్ బెర్త కేటాయింపు వసతిని అందించడానికి భారత రైల్వేలు చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. సీనియర్ సిటిజన్లు, 45 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళా ప్రయాణీకులు , గర్భిణీ స్త్రీలకు బుకింగ్ సమయంలో లోవర్ బర్త్ లను ఎంపిక చేసుకోకపోయినా, బెర్త లభ్యతను బట్టి ఆటోమేటిక్ గా లోయర్ బెర్తులు కేటాయించేలా నిబంధనలు సడలించారు.స్లీపర్ క్లాస్‌లో ప్రతి కోచ్‌కు ఆరు నుండి ఏడు లోయర్ బెర్తుల ప్రత్యేక కోటా,ఎయిర్ కండిషన్డ్ 3 టైర్ (3ఏ.సి )లో ఒక్కో కోచ్‌కు నాలుగు నుండి ఐదు లోయర్ బెర్తులు,ఎయిర్ కండిషన్డ్ 2 టైర్ (2ఏ. సి )లో ప్రతి కోచ్‌కు మూడు నుండి నాలుగు లోయర్ బెర్తులు కేటాయించారు. గరిష్ట సౌలభ్యాన్ని నిర్ధారించడానికి రైలులోని కోచ్‌ల సంఖ్యను బట్టి ఈ నిబంధన అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.వికలాంగులకు రాయితీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే దానితో సంబంధం లేకుండా రిజర్వేషన్ కోటా సౌకర్యం, రాజధాని , శతాబ్ది వంటి రైళ్లతో సహా అన్ని మెయిల్,ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వారికి లోయర్ బెర్తకేటాయింపులు ఉంటాయి.

# ఓయూలో కొనసాగుతున్న నిరసనలు.. నేడు ఓయూ బంద్ కు పిలుపు



**ఏబీవీపీ సంతకాల సేకరణ....**

**రోడ్డుపై బైటాయించిన విద్యార్థి సంఘాలు.....**

**పలువురు విద్యార్థుల అరెస్ట్.**

సికింద్రాబాద్, మార్చి19(వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ అధికారులు ఆందోళనలు నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని గత మూడు రోజులుగా విద్యార్థులు ధర్నాలు వినూతల నిరసనలు చేపడుతున్నారు. బుధవారం రోజు పలు విద్యార్థి సంఘాలు ధర్నాలు నిరసనలు చేపట్టాయి. తక్షణమే జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో టెక్నాలజీ కాలేజీలో సర్కులర్ ను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యలయాలు విజ్ఞానికే కాదు సామాజిక స్ఫూర్తికి కేంద్ర బిందువు లాంటి వన్నారు. గ్రామీణ నేపథ్యం నుండి మొదలు కుంటే రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి సమస్యలను ప్రశ్నించే గొంతుక ఉద్యమాల గడ్డ యూనివర్సిటీలనీ, విద్యార్థులు చదువుతో పాటు ప్రశ్నించే ఓనమాలు నేర్చుకునేది ఈ యూనివర్సిటీల నుండే నని అలాంటి యూనివర్సిటీలలో ధర్నాలు, రాస్తారోకోలు నిషేధిస్తూ సర్క్యులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారులు సర్క్యులర్ను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు విద్యార్ది నాయకులు మాట్లాడుతూ.. అప్రజాస్వామికంగా విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మేధావులు, ప్రజా సంఘాలు, ప్రతి పక్షాలు, రాజకీయ పార్టీల సర్క్యులర్ పై ప్రశ్నించాలని విజ్ఞప్తి చేశారు. ఓయూ విద్యార్థులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. గత నాలుగు రోజుల పాటు ఆందోళనలు చేస్తున్నా యాజమాన్యం స్పందించకపోగ విద్యార్థులను అణచివేస్తోందని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఓయూ బంద్ పిలుపునిచ్చారు. విసి నియంతృత్వ విధానాలు నశించాలని, విసీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామని, సేవ్ క్యాంపస్ డెమోక్రసీ, సేవ్ ఉస్మానియా యూనివర్సిటీ సేవ్ పబ్లిక్ ఎడ్యుకేషన్ అంటూ నినాదాలు చేస్తూ ఓయూ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టిన విద్యార్థులను ఓయూ పోలీసులు అరెస్టు చేసి నగరంలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు.

# పేదలకు జరుగుతున్న అన్యాయంపై నిస్వార్థంగా తిరుగుబాటు చేసిన ధీర వనిత మల్లు స్వరాజ్యం

## పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



సికింద్రాబాద్, మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి): పేదలకు జరుగుతున్న అన్యాయాలపై నిస్వార్థంగా తిరుగుబాటు చేసిన దీర వనిత మల్లు స్వరాజ్యం అమ్మ అని మంత్రి సీతక్క అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ లతో కలిసి మంత్రి సీతక్క హాజరై మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ...అగ్రకులంలో పుట్టి వందలాది ఎకరాల ఆస్తిపాస్తులు ఉండి, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జీవితాంతం నిస్వార్థంగా పేదలకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన ధీర వనిత మల్లు స్వరాజ్యం అని అన్నారు. దళ కమాండర్ గా అడవుల్లో పనిచేసిన ఎంతో స్ఫూర్తిదాయకమైన జీవితం ఆమెదని, దళాల్లో నేను పనిచేసినప్పుడు మల్లు స్వరాజ్యం చరిత్ర చదివి మమ్మల్ని మేము చక్కదిద్దుకోవటానికి సరైన విధంగా జనాలతో మమేకం కావటానికి ఎంతో స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తి మనమంతా పునికి పుచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటు, స్వరాజ్యం ట్రస్టు ఏర్పాటు కోసం స్థలం కేటాయించేలా మాట్లాడుతానని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం వ్యక్తి కాదు ఆమె ఒక మహాశక్తి అని అన్నారు. స్వరాజ్యం ఎన్నో త్యాగాలు చేశారని, ఆమె స్ఫూర్తిని తీసుకొని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అన్యాయం దౌర్జన్యాలు ఎక్కడ జరిగిన పేదల పక్షాన నిలబడుతుంది పోరాడిందని కొనియాడారు. రాబోయే కాలంలో మన సమాజాన్ని బాగు చేసుకోవడానికి ఇప్పుడున్న పరిస్థితుల నుండి బయటపడడానికి మల్లు స్వరాజ్యం లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందు ముందు జరిగే పోరాటంలో భాగస్వాములై ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ముందుకు సాగాలని అన్నారు.

సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం చరిత్ర చదివాననీ, అమ్మానాన్న కమ్యూనిస్టులు ఆమె గురించి వారు చెప్పిన అంశాలు వారు పనిచేస్తున్న తీరు చూస్తూ పెరిగా నని అన్నారు. ఆ రోజుల్లో ఆడవాళ్ళు ఎంతో వెనుకబడి ఉన్న సమయంలోనే ఆమె ముందుకు వచ్చి వాటిపై తిరుగుబాటు చేయడం ప్రతి సమస్యపై ప్రశ్నించడం ఎదిరించడం చేశారన్నారు. నేటి యువత అమ్మను ఆదర్శంగా తీసుకుని మహిళల హక్కుల కోసం ప్రశ్నించాలని ఆమె గురించి విన్న ప్రతిసారి శరీరంపై రోమాలు నిక్కబడుచు కుంటాయన్నారు. దొరలకు వ్యతిరేకంగా అమ్మ అటువంటి పోరాటాలు చేశారని ఆ పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలన్నారు.

సీనియర్ నాయకురాలు, టి జ్యోతి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి లు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం తన గ్రామంలో భూస్వాములు వ్యవసాయ కూలీలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న నేపథ్యంలో భూస్వాము లను ఎదిరించి వ్యవసాయ కార్మికులతో సంఘం పెట్టి కూలిలు పెంచాలని పోరాటం చేసిందన్నారు. కూలీ ఉద్యమంతో ప్రారంభమైన ఆమె విప్లవ జీవితము 8 శతాబ్దాల పాటు ఉద్యమంలో అనేక ఓడిదుడుకులు వచ్చిన ఏనాడు వెనుతిరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధ్యక్షురాలుగా పనిచేస్తూ సారా వ్యతి రేఖ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషిస్తూ మరోపక్క పురుషులతో పాటు స్త్రీలకు ప్రస్తుత పాఠశాలకు సమాన హక్కులు కావాలని సమాన పనికి సమాన వేతనం కావాలని తండ్రి ఆస్తిలో ఆడపిల్లకు ఆస్తి కావాలని పోరాటం చేసి సాధించు కోవడంలో గొప్ప పాత్ర పోషించారన్నారు.

నేటికీ దోపిడీ, పీడిన పోలేదనీ, మహిళపై హింస, అత్యాచారాలు జరుగుతున్నవనీ వీటన్నింటికీ వ్యతిరేకంగా ఉద్యమించాలని. హింస లేని సమాజం కోసం, గౌరవంగా జీవించే హక్కు కోసం, ఉపాధి కోసం ,పోరాటం చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు సంధ్య, పి జ్యోతి, అనసూయ, స్వరూప, బత్తుల హై మావతి, కేఎన్ ఆశలత, వినోద, శశికళ, వరలక్ష్మి కమిటీ సభ్యులు లక్ష్మీ సృజన సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ యువతీ యువకులకు ఒక వరం

### ఎస్సీ ఎస్టీ బీసీ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.....

### చెల్లమల్ల లక్ష్మీకాంత్ సునీల్.



సికింద్రాబాద్, మార్చ్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం అనే పథకం నిరుద్యోగ యువతీ యువకులకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కమిటీ అధికార ప్రతినిధి చల్ల మల్ల లక్ష్మీకాంత్ సునీల్ అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు బుధవారం లోయర్ ట్యాంక్ బండ్ లోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని,బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి గానే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలే నిరుద్యోగులు విద్యార్థులను నిండా ముంచిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ఉపాధితో వీరి జీవితాలను ఒక మంచి మార్గంలో వెళ్లేందుకు సువర్ణ అవకాశం ఇచ్చిందని తెలిపారు. అలాంటి పార్టీకి తెలంగాణ నిరుద్యోగులు రుణపడి ఉండాలని, రేవంత్ రెడ్డి నేతృతంలో ఉన్న ప్రజా ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలబడాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం యువతకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



సికింద్రాబాద్, మార్చ్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ చట్టబద్ధత కై ఆమోదం పొందిన సందర్భం గా ముషీరాబాద్ డివిజన్ ఇంచార్జ్ రోషన్ వినాయక రావు మాదిగ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు గండి కృష్ణ మాదిగ, ఎంఎస్పి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల రాజశేఖర్ మాదిగ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాలు గా మాదిగ, మాదిగ ఉప కులాల వందేళ్ల భవిష్యత్తు గూర్చి అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమ ఫలిత మేనని అన్నారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన రాష్ట్రాలకే %ూఔ% వర్గీకరణ చేసుకునే హక్కుని రాజ్యాంగ నాయ స్థానం గౌరవ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలక ఎల్లయ్య మాదిగ, సీనియర్ నాయకులు ముచ్చనపల్లి రాములు మాదిగ, తొట్ల గోపి మాదిగ, లక్ష్యం గల్లా నర్సింగరావు మాదిగ, అమ్ముగూడెం దశరథ్ మాదిగ, మీసాల శంకర్ మాదిగ, అల్లగూడ సాయిలు మాదిగ, దేశ్ పాండే నాగరాజు మాదిగ,మహంకాళి వెంకటయ్య మాదిగ, నరేష్ మాదిగ, కలవాలా కుమారస్వామి మాదిగ, కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ బిల్లును ప్రవేశపెట్టడం పట్ల హర్షంవ్యక్తం చేస్తూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఘనంగా సన్మానం



సికింద్రాబాద్, మార్చి 19 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ లకు 42శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాలలో వాటా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బిల్లు ను ప్రవేశపెట్టడాన్ని హర్షిస్తూ తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్లు మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీసీ బిల్లును ప్రవేశపెట్టి అన్ని పార్టీల సంపూర్ణ మద్దతును పొందేలా చేయటం ఆనందదాయకం అన్నారు. బీసీలకు భవిష్యత్లో పెద్ద పీఠ వేస్తూ బీసీల జీవితాలలో వెలుగు నింపే ప్రయత్నం చేసిన ఘనత మంత్రి పొన్నం ప్రభాకర్కు దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీసీల పక్షాణ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### బడ్జెట్‌ను పునః సమీక్ష చేయాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్



సికింద్రాబాద్, మార్చు19 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యా వైద్య ఉపాధి అభివృద్ధి కోసం తగిన విధంగా నిధులు కేటాయింపులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ విమర్శించారు. బుధవారం నల్లకుంట లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన గత బడ్జెట్లో 9 వేల కోట్ల రూపాయల కేటాయించి బీసీ కులాల కార్పొరేషన్లకు నయా పైసా విడుదల చేయలేదని విమర్శించారు. బిసి కులాల ప్రజలకు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 11 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు ప్రకటించిన ఆచరణలో మాత్రం శూన్యమన్నారు. ప్రతి బడ్జెట్లో 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ తో బీసీ కులాల ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి ఈ విధంగా బడ్జెట్ కేటాయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా బడ్జెట్ ను పునః సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

### రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం

### తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు.

ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అనుకూలంగా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషకరం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రబడ్జెట్ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాలకు అనుకూలంగా భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ చూసి బీఆర్ఎస్ పార్టీ జీర్ణించు కోలేక బడ్జెట్ పై విమర్శలు చేస్తోందన్నారు. పేద, బడుగు, రైతు, విద్య కోసం,మహిళ లకి, ఉపయోగపడేలా ఉన్న ఈ బడ్జెట్ నుజీర్ణించుకోలేకపోతున్నారని,రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాల్లర్ కు చేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారన్నారని తెలిపారు. బడ్జెట్ లో మహిళలకు, రైతులకు,విద్య కోసం పెద్దపీట వేస్తామని,యువతకి యువ వికాసం పై కూడా బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. గతంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేశారని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ వాళ్ళు తెలంగాణ ప్రజలను బిఅరెస్ కూని చేసిందన్నారు. కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం చేశారు..మామా, అల్లుడు, బామ్మర్ది కలిసి తెలంగాణను మోసం చేశారు. తాము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైసింగ్ తెలంగాణకు సూచిక అని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు, ఉన్నత స్థానాలకు ఎదగాలి

### తెలంగాణ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

### విద్యార్థులు విస్తృతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

### సినీ హీరో డాక్టర్ మదాల రవి....



సికింద్రాబాద్, మార్చ్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దనీ ఉన్నత స్థానాలకు ఎదగాలనీ తెలంగాణ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా యువజన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డి.వై.ఎఫ్.ఐ) హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, సినీ హీరో డాక్టర్ మదాల రవి, ఎస్ లు హాజరయ్యారు. మంత్రి సీతక్క చేతుల మీదుగా యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛా స్వాతంత్ర్యం కొరకై ఇరవై మూడేళ్ళ వయసులో ప్రాణాలర్పించిన గొప్ప విప్లవ వీర కిషోరాలు అని అన్నారు. సమాజంలో అనేకమంది రక్తహీనత తో బాధపడుతూ మృత్యువాత పడుతున్నారని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాత లుగా నిలవాలని కోరారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నిర్వహించబోయే కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానన్నారు. సినీ హీరో డాక్టర్ మదాల రవి మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత, విద్యార్థులు విస్తృతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థి యువత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తితో తమ హక్కుల కోసం గళం వినిపించాలని కోరారు. బాధ్యతగల విద్యార్థి యువజన సంఘాలుగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విస్తృతంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేయాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు యువత, విద్యార్థులు విస్తృతంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ డివైఎఫ్ఐ నాయకులు ఎం .మహేందర్, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి లు కోట రమేష్, అనగంటి వెంకటేష్, ఐ పి ఎం బ్లడ్ బ్యాంక్ డాక్టర్స్ మదవి, శశిదర్, జె.కే శ్రీనివాస్, ఎస్ ఫ్ ఐ, డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లెనిన్, అశోక్ రెడ్డి, జావీద్, డాక్టర్ విజయెందర్ నాగేందర్, ప్రశాంత్, రాజయ్య, శ్రీనివాస్, అస్మిత, రమ్య, ప్రజా సంఘాల నాయకులు మహేందర్, విజయ్ కుమార్ అజయ్ బాబు, కిరణ్, శ్రీనివాస్, దశరథ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం సమీక్ష సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 19 : వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో బుధవారం నాడు %ాౌణ% దివ్యంగుల హక్కుల చట్టం జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి లకు,జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలోని దివ్యాంగుల సమస్యల గూర్చి వివరించడం జరిగింది.

ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల సమస్యల పై సానుకూలంగా స్పందించి ఈ సమస్యలకు సంబంధిత జిల్లా అధికారులకు పరిష్కార మార్గాలు సూచిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా దివ్యాంగుల రైల్వే రాయితీ పాసుల, 2016 దివ్యాంగుల చట్టం అమలు, దివ్యాంగుల బస్ పాసులు, దివ్యాంగుల సబ్సిడీ రుణాలు, యుడిఐడి కార్డుల గురించి, ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగుల ఐదు శాతం ఇవ్వాలని, నకిలీ దివ్యాంగుల సర్టిఫికెట్లను రద్దు చేయుట , మెప్మాలోని దివ్యాంగుల గ్రూపుల ఋణాల మంజూరి లో జీరో బ్యాలెన్స్ అకౌంట్స్, దివ్యాంగుల వివాహ ప్రోత్సాహ బహుమతి , బ్యాక్ లాగ్ ఉద్యోగల, దివ్యాంగుల డ్రైవింగ్ లైసెన్స్ ల గురించి జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారుల తో చర్చించడం జరిగింది. ఇట్టి అంశాల పై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో రామ్ రెడ్డి , డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి , జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావు, GWMC డిప్యూటీ కమిషనర్ రాజశేఖర్ , జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఏసీపీ తిరుపతి , ఆర్ టీ ఓ శోభన్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి , ఎల్ డి యం రాజు,ఆర్టీసి సూపర్డెంట్ సర్వోత్తమ్ రెడ్డి, యం జి యం ఆర్ యం ఓ శ్రీనివాస్ , డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చందు నాయక్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ మంజుల, మెప్మా డియంసి రేణుక ,ఎస్ సి డెవలప్మెంట్ సీనియర్ అసిస్టెంట్ రాజీవ్ రాజ్, ఇండస్ట్రియల్ జి యం రమేష్ ,మరియు వివిధ జిల్లా అధికారుల RPWD జిల్లా కమిటీ సభ్యులు అంబాటి రాజేందర్, బండి చక్రపాణి, గై సతీష్, పిన్నింటి రవీందర్, వీరన్న నాయక్, నర్సక్క రవీందర్, సునీత మొదలగువారు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి(వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు వలిగొండ మండలం లో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బంది ని ఆదేశించారు. ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో సిల్వర్ క్రౌన్ విద్యార్థుల ప్రతిభ

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 19 : శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో నగరంలోని రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఇటీవల ఫౌండేషన్ వారు నిర్వహించిన పరీక్షలో తొమ్మిది మంది విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు గెలుచుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఎడ్యుకేషన్ ఎక్సేలెన్స్ అవార్డ్స్ పేరిట బుధవారం నాడు నిర్వహించిన కార్యక్రమం లో ప్రముఖుల చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు అందజేశారు. రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు డి రిత్విక్(6వ తరగతి), జిల్లాస్థాయిలో 2వ ర్యాంకు ఎం సిద్దేశ్వర్(9వ తరగతి), ఏ లక్ష్మన్య(9వ తరగతి), 3వ ర్యాంకు ఏ నవనీత్(6వ తరగతి), జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతులను ఏ.హిమ బిందు (8వ తరగతి), జీ. వర్షిత్(8వ తరగతి),బి. శ్వేత(9వ తరగతి), షేక్ అఫ్రీన్(8వ తరగతి),వి. ప్రవీర్ చంద్ (6వ తరగతి)అవార్డు లు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ కూచన కవిత, డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

వాయిస్ టుడే తొర్రూర్ మార్చి 19: ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడం రాజ్యాంగానికి విరుద్ధమని మాల మహానాడు జాతీయ కార్యదర్శి కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ తో కలిసి యశోద భాస్కర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కృషి చేయాలని కోరారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని,దళిత జాతి బిడ్డలందరు పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారని,తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

దళితుల మధ్య చిచ్చు పెట్టడంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు. మాలలంతా ఒక్కటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, యువజన నాయకులు యనమల రాకేష్, మండల అధ్యక్షులు అనపర్తి నగేష్, పట్టణ అధ్యక్షులు గార అనిల్ , ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం కమ్యూనిటీహాల్‌కు భూమి పూజ

### తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణానికి ముందడుగు

### కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ ( వాయిస్ టుడే )మార్చి 19: వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో కమ్యూనిటీ హాల్ గ్రంథాలయం కు బుధవారం నాడు స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కార్యక్రమలలో భాగంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మురళీధర్ రావు సహకారంతో ఈ నిర్మాణానికి పునాది పడిందని అన్నారు. వీలైనంత త్వరలో ఎలాంటి ఆటంకం లేకుండా గ్రంథాలయం కమ్యూనిటీ హాల్ పూర్తి చేస్తామని, డివిజన్ ప్రజలకు అందుబాటులో తెస్తామని దీనికి కమిటీ సభ్యుల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తామని విద్యార్థులకు విద్యావంతులకు నిరుద్యోగులకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా గ్రంధాలయాన్ని త్వరగా నిర్మించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్,మున్సిపల్ అధికారులు ఏఈ ముజామిల్, గ్రంథాలయ కమిటీ సభ్యులు చిలువేరు రవిందర్, ఆడెపు జగన్, పరదేశి రాజేష్, పిట్ట సత్యనారాయణ, కోమాకుల సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు సందీప్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బడ్జెట్ సంబంధిత సమాచారంతో సిద్ధంగా ఉండండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్‌తో కలిసి బడ్జెట్ అంచనా లపై సమీక్ష.

వరంగల్ ( వాయిస్ టుడే) మార్చి 19 : బడ్జెట్ సంబంధిత సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం నాడు 2024-25 కు సంబంధించిన బడ్జెట్ సమావేశం నిర్వహణ దృష్ట్యా బుధవారం ప్రధాన కార్యాలయం లో కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి బడ్జెట్ అంశాల పై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అధికారులు ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండి సభ్యులు అడిగే అంశాలకు సమాధానం ఇచ్చే విధం గా సంబంధిత విభాగాల ఆర్థిక అంశాలు కేటాయింపులపై అధికారులు సిద్ధంగా ఉండాలని మేయర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా సెక్రటరీ అలివేలు బయాలజిస్ట్ మాధవ రెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా. రాజేష్ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.



## బస్వా పూర్, గంధమల్ల రిజర్వుయర్ కోసం, రైల్వే, ప్యాకేజీ14 పిల్ల కాలువలకు ప్రభుత్వ భూముల సేకరణ

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా లోని బస్వా పూర్, గంధమల్ల రిజర్వుయర్ కోసం, రైల్వే, ప్యాకేజీ 14 కు సంబంధించిన పిల్ల కాలువలకు కావలిసిన ప్రభుత్వ భూములను సేకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజున మినీ మీటింగ్ హాల్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలసి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సర్వేయర్, ఇరిగేషన్,అధికారులతో రిజర్వుయర్, కెనాల్స్, రైల్వే కోసం భూ సేకరణ కు సంబంధించిన వాటి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సర్వే ల్యాండ్ కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యకాంతం కాకుండా చూడాలని సర్వేలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,సర్వే ల్యాండ్ రికార్డు అధికారి జగన్నాధరావు, ఎస్ ఈ ఇరిగేషన్ శ్రీనివాస్,డిప్యూటీ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆహార భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- జిల్లాలో ఆహార భద్రత నిబంధ నలు పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్. జిల్లా అధికారులతో కలిసి డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అదనపు కలెక్టర్ మాట్లడుతు జిల్లాలో ప్రజలకు అందించే ఫుడ్ విధానాలపై ఈ కమిటీ విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుంది.ప్రజలకు, ఆహారం అందించే హోటల్లలోను,హాస్టల్లోనూ పాఠశాలలలోనూ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ పాల కేంద్రాలలోనూ బేకరీలలోనూ, స్వీట్ హౌస్లలోనూ ఇతరత్ర కేంద్రాలలో అందించే ఆహార పదార్థాలలో ఎలాంటి కల్తీ జరగకూడదని రంగులను కానీ. నాణ్యత లోపించిన పదార్థాలను కానీ. నూనెలను కానీ కుళ్లిపోయిన పదార్థాలను కానీ కల్తీ అయిన పాలను కానీ కల్తీ అయిన సీట్లను కానీకూరగాయలకు రంగులు అద్దడం కానీచేసిట్లయితే చట్టరీత్యా తప్పక శిక్ష అనుభవించాల్సి వస్తుందని ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యవంతమైనవిగా శుభ్రమైనవిగానాణ్యమైనవిగా అందించాలి, బాబాయ్,పసల్ లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని ఆర్గానిక్ ఫుడ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు దాని వైపు మొగ్గు చూపాలని ప్రజలు ఆ పంటలను అత్యధికంగా పండించుటకు ప్రయత్నించాలని ఆహారం కల్తీ వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు రోగాలు వస్తున్నాయి కాబట్టి ప్రజలకు అందించే ఏ తిను పదార్థాలైనా కల్తీ లేకుండా నాణ్యమైనవిగా శుభ్రమైనవిగా ఆరోగ్యవంతమైనవిగా అందించాలని లేనిచో వారిపైన చట్టరీత్యా శిక్షలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అందరి సమిష్టి బాధ్యత, సురక్షిత ఆహారం అందించడంలో అధికారులు అందర సమన్వయంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా సేఫ్టీ అధికారి స్వాతి, సుమన్ కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, వ్యవసాయ అధికారి గోపాల్, డిప్యూటీ సివిల్ సప్లై అధికారు లు రోజా రాణి, సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



కాజీపేట, వాయిస్ టుడే: దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ 3వ ఫేస్ మోటర్ ను ప్రారంభించడానికి మంగళవారం హనుమకొండ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కాజీపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి స్వాగతం పలికారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషిచేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అన్నారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిన కుమార్ యాదవ్, గంగుల రాజిరెడ్డి, రావుల విద్యాసాగర్, సత్యవరం మధుకర్, అశోక్, దేవర రమేష్, మహమూద్, విక్రమ్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్‌గా బాధ్యతలు చేపట్టిన పీవీ నందకుమార్ రెడ్డి



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 19 : కాళోజి నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సెలర్ గా డాక్టర్ పీవీ నంద కుమార్ రెడ్డి బుధవారం నాడు అధికారికంగా తన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీ ప్రతిష్టను పెంపొందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం వర్సిటీలోని పలు విభాగాలను అయన పరిశీలించి యూనివర్సిటీ సిబ్బందితో ముచ్చటించారు. నూతన వీసీకి రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య, కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ డాక్టర్ మల్లేశ్వర్ ,జాయింట్ రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ , అడ్మిషన్ కమిటీ మెంబెర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ హేమంత్ కుమార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఖాలిద్, సిబ్బంది అభినందనలు తెలిపారు.



## వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్

**పోచంపల్లి ఫౌండేషన్, ఏపీఎల్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ**

**మహిళలకు అండగా బీఆర్ఎస్ పార్టీ**

**వచ్చే నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ సభను విజయంతం చేయాలి**

హనుమకొండ, వాయిస్ టుడే: బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ తర్వాత వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది, కేసీఆర్ వరంగల్ కి టెక్స్ టైల్స్ పార్కును తీసుకొచ్చారని, మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడానికి నగరంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం జరిగిందని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ మరియు ఏపీఎల్ హెల్త్ కేర్ వారి ఆర్థిక సాయం తో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మహిళలకు గతంలో ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బుధవారం ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై 378 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం, ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్లను అందజేయడం జరుగుతోందని అన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతోందని తెలిపారు. ఎన్నికలకు ముందు కుట్టు మిషన్లను పంపిణీ చేయాలని అనుకున్నాం కానీ నేడు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.. ఆపదలో ఆదుకుంటాం అని తెలిపారు. వచ్చే నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

అనంతరం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 45 రోజుల పాటు మహిళలకు ఉచితంగా భోజనం పెట్టిన ట్రైనింగ్ ఇచ్చామన్నారు. ఒకరి మీద ఆధారపడకుండా మహిళలు వారి కాళ్ల మీద వారు మీద నిలబడాలని కోరారు. అధికారంలో లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తున్నామని, ఈ సర్టిఫికెట్స్ తో టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగాలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 6వేల మందికి కుట్టు మిషన్లు అందించామని.. రానున్న రోజుల్లో మరో 3వేల కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న ఏ ఒక్క పథకానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా భీమారం పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, వాష్ ఏరియాను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్ లో భద్రపరిచిన కూరగాయలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో భోజనం చేస్తున్న విద్యార్థినులతో పాటు తరగతి గదుల్లో ఉన్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సుభాషిణి ని కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్, వాష్ ఏరియా, కారిడార్ పరిసరాలు, కొన్ని ఆహార పదార్థాలు బాగా లేకపోవడంతో అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని హాస్టల్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు. టాయిలెట్స్ మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాటి కాపరి

**మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి19: గ్రామాల్లో ఎవరు మృతి చెందిన కాటికాడ మృతుల కుటుంబుకులను అడుక్కోవడానికి ఉండే కాటి కాపరి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే బోయినపల్లికి చెందిన సురకాని మల్లేశం రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతిచెందగా దాన సంస్కారాలు బుధవారం జరిగాయి. మృతుని కుటుంబం నిరుపేద కావడంతో దాహన సంస్కారాలు చేయలేని పరిస్థితిలో మృతదేహాన్ని దహన సంస్కారాలు చేయడానికి తీసుకెళ్లగా కాటి కాడ మృతుని కుటుంబాన్ని డబ్బులు అడుక్కోవడానికి ఉండగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయి తానే మృతుని కుటుంబానికి ఒక వేయి నూట పదహారు రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నాడు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎంజీఎం సమస్యలపై మహాధర్నా..

**సురేఖమ్మా.. గడీ దాటిరారా**

**ఎంజీఎం గోస పట్టదా..**

**పేద రోగులంటే ఇంత చులకనా.**

**జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు దద్దమ్మలు.**

**ఎంజీఎం వైపు కన్నెత్తి చూడని వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి..**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**ఎంజీఎం వద్ద మహాధర్నా**



వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 19: జిల్లా మంత్రి కొండా సురేఖమ్మా.. గడీదాటి బయటికి రా.. ఒక్కసారి ఎంజీఎం దుస్థితి చూడు.. ప్రజలు నీకు ఓట్లు వేసింది వారు చావడానికా.. అంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్ను నమ్మి ఎమ్మెల్యే గెలిపించి మంత్రి పదవి అందిస్తే నీవు ఒరగబెట్టింది ఏమిటి అంటూ ప్రశ్నించారు. ఎంజీఎం దయనీయస్థితిపై వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో బుధవారం ఎంజీఎం ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎంజీఎంలో కనీసం వీల్‌చైర్లు, స్ట్రేచర్లు, బెడ్లు, ఆక్సీజన్, 2డీ, ఈసీజీ లాంటి మౌలిక వసతులు కూడా లేవని విమర్శించారు. వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మండిపడ్డారు.

సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించలేని దద్దమమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆమెకు కావాల్సింది ఓట్లు, రాజభోగాలు మాత్రమేనని, ప్రజలు ఏమైనా ఆమెకు పట్టదని, అవసమైతే తప్ప గడి నుంచి బయటకు రారని ఆరోపించారు.

రేవంత్ సర్కర్ అన్నివిధాలా విఫలం అయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఓ అసమర్థ సీఎం, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రవికుమార్ విమర్శించారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధాని చేస్తానని ఊకదంపుడు ప్రచారం తప్ప చేసిందేమీలేదన్నారు. ఉత్తర తెలంగాణకే పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంలో సమస్యలు తాండవిస్తుంటే ఒక్కసారైనా ఆస్పత్రిని విజిట్ చేశారా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఒక్కసారి ఎంజీఎంకు రా... పేద బిడ్డల ఆక్రందనలు ఏమిటో తెలుస్తాయంటూ హితువు పలికారు. ఇక వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఉన్నాడా అన్న అనుమానం వస్తోందని రవికుమార్ ఎద్దేవా చేశారు. కనీసం ఆయనకు ఎంజీఎం అంటూ ఒకటి ఉందన్న విషయం తెలియనట్టుందని విమర్శించారు. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు కమీషన్లు, ఆధిపత్య పోరు తప్ప ఎంజీఎంను బాగు చేయాలన్న సోయి ఏమాత్రం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఎంజీఎం సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ మోర్చాల నాయకులు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మవార్ల దయతో గెలిచా... కరీంనగర్ కు రుణపడి ఉంటా..

**పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి**

**బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి.**

కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే):కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని,కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు.ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు,కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు, పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగుతానని తెలిపారు.పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని,వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్,బండ రమణారెడ్డి,నరహరి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



## ఆస్తి పన్నుల వసూళ్లలో జమ్మికుంట మున్సిపాలిటీకి మొదటి స్థానం

**ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్**



జమ్మికుంట మార్చ్ 19 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూళ్లలో 100 శాతం వసూళ్లు చేసి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ను బుధవారం ఉదయం అడిషనల్ కలెక్టర్, జమ్మికుంట మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రఫుల్ దేశాయ్ లు అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం సంతోషకరమని పన్నుల వసూళ్లలో సహకరించిన పట్టణ ప్రముఖులకు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, తాజా మాజీ వైస్ చైర్మన్ దేశిని స్వప్న, మాజీ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, AE నరేష్, టీపీఓ శ్రీధర్, JAO రాజశేఖర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ భాస్కర్, వాణి, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు..

# రసమయి బహిరంగ చర్చ సవాల్‌ను స్వీకరించి తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



బెజ్జంకి, మార్చి 19 (వాయిస్ టుడే): మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై గత పదిరోజులుగా చేస్తున్న అవాస్తవ ఆరోపణలకు ఆధారాలు చూపించేందుకు, బహిరంగ చర్చకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని వేదికగా ఎంచుకున్నాయి.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా బెజ్జంకి మండల కేంద్రానికి తరలి వచ్చాయి.కార్యకర్తల రాకను అడ్డుకునేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు.అడుగడుగునా ఆంక్షలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డదారుల్లో బెజ్జంకి మండల కేంద్రానికి చేరుకున్నారు.ఒకవైపు పోలీసులు కార్యకర్తలను వెళ్లకుండా అడ్డుపడుతూనే, మరోవైపు పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మాచర్ల అంజయ్యలను చెక్‌పోస్టుల వద్ద అరెస్ట్ చేసి చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే వివిధ మండలాలకు చెందిన నాయకులను కూడా పోలీసులు వాహనాల్లోకి ఎక్కించి స్టేషన్లకు తీసుకెళ్లారు. బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, బి.రాఘవరెడ్డి, పులి కృష్ణ, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్, పసుల వెంకటి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బీసీ, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో చర్చా వేదిక ఏర్పాటు చేశారు. రసమయి బాలకిషన్‌తో బహిరంగ చర్చ కోసం ముఖ్యమంత్రి సహాయ నిది ఎల్వోసిలపై ఆరోపణలకు తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, గుండారం ప్రాంతంలో నీటి కొరత, రైతుల సమస్యలపై బెజ్జంకి మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఫార్మ్ హౌస్‌లో అక్రమంగా నిర్మించిన కాలువ పనులపై మానకోండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,గుండ్లపల్లి పొత్తూరు మధ్య డబుల్ రోడ్డు పనులపై గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, ఇల్లంతకుంట మండలంలో రసమయి ఆరోపణలకు భూపల్లి రాఘవరెడ్డి, రసమయి బాలకిషన్ సంధించే ప్రశ్నలకు జవాబు చెప్పేందుకు శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, పాత్రికేయుల సందేహాలను నివృత్తి చేసేందుకు కాంగ్రెస్ నాయకులు పసుల వెంకటి, ఊట్కూరి వెంకటరమణ రెడ్డి సిద్ధంగా ఉన్నారు. అయితే నిర్ణీత గడువు దాటినా రసమయి రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి పోలీసులు విషయం తెలియజేయగా,సభ నుంచి బయటకు వచ్చి,రసమయి ఫార్మ్ హౌస్ ముట్టడి కార్యక్రమాన్ని వెంటనే విరమించాలి,పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలి అని ఆదేశించారు.దీంతో, ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బెజ్జంకికి చేరుకోవడం ద్వారా పార్టీ ఐక్యతను చాటుకున్నారు. పోలీసుల అరెస్టులు, ఆటంకాలను అధిగమించి రావడం కార్యకర్తల నూతనోత్సాహాన్ని పెంచడమే కాకుండా, ఆగ్రహావేశాన్ని కూడా పెంచిందని పార్టీ వర్గీయులు పేర్కొన్నారు.ఇకనైనా మాజీ ఎంఎల్ఏ చౌకబారు విమర్శలు మానుకోకపోతే ఏప్రిల్ 14న ఫార్మ్ హౌస్ ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు.

# సీఎం కృషితోనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం



## రేవంత్‌ను అభినందించిన ఎస్సీ ఎమ్మెల్యేలు

కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం నేపథ్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎస్సీ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు.ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసినందుకు సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలోని దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నూతన దిశను చూపనుందని అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమస్యపై చర్చించినప్పటికీ, ఎప్పటికీ సాధ్యపడని పని ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్యరూపం దాల్చడం గొప్ప ముందడుగని ఆయన పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం పొందడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దళితుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని అన్నారు.పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని తెలిపారు.బాబూ జగ్జీవన్ రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలను అప్పగించి గౌరవించిందని పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కూడా కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు.దళితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త పాలనా దృక్పథాన్ని అవలంబిస్తోందన్నారు. సమాజంలో సామాన్య దళితుడి అభివృద్ధికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.దళిత హక్కుల కోసం గతంలో జరిగిన అనేక ఉద్యమాలకు సజీవ సాక్ష్యంగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వైద్య ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నీటి పారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వండి

### టాయిలెట్స్ కడిగేందుకు స్కావెంజర్స్‌ని నియమించాలి



కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే): జిల్లా ప్రభుత్వ ప్రధానఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని,లేదంటే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు సమ్మెలోకి వెళ్తామని,మరియు కార్మికులతో బాత్రూం మరియు టాయిలెట్స్ పనులు చేపించవద్దని దీనికోసం స్కావెంజెర్ ను నియమించాలని ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (టియుసిసి )ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీర రెడ్డికి సమ్మె నోటీస్ ఇచ్చారు.ఈ సందర్భంగా జాతీయ కమిటీ సభ్యులు,ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికులు దాదాపు 250 మంది కార్మికులు పని చేస్తున్నారని, కార్మికులకు జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్,వైద్య అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీరికి గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని.కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని అనేక సార్లు విన్నవించిన పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెండ్లకు బిల్ సాంక్షన్ చేస్తూ జీవో 29/03/2025 నెం. 694 ఇవ్వడం జరిగింది.జిఓ నెం 694 ఇచ్చి మళ్ళీ 330 బెండ్లకే బిల్ ఇవ్వడం వలన కార్మికులకు జీతాలు పెండింగ్ లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. ఈ సమస్యపై హైదరాబాద్ లోని డియంఇ, కరీంనగర్ జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్, మరియు ఏజిల్ సంస్థ యజమాన్యానికి దరఖాస్తులు కూడా పెట్టిన కూడా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.తప్పని పరిస్థితులలో సమ్మె నోటీస్ ఇవ్వవలసి వచ్చిందని ఏప్రిల్ 4 నుండి కార్మికులు సమ్మెలోకి పోతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, కార్యదర్శి పి.కళావతి కార్మికులు రాజు, అనిల్, బాలయ్య,మహేష్, మల్లేశం పాల్గొన్నారు.




## వంద శాతం ఇంటి పన్నుల వసూళ్లు సాధించిన హుజురాబాద్ మున్సిపాలిటీ



హుజురాబాద్ మార్చ్ 19 (వాయిస్ టుడే): మున్సిపాలిటీ ఇంటి పన్నుల వసూళ్ళ లో హుజురాబాద్ మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సం రముకు గాను 100 శాతం ఇంటి పన్నులు వసూళ్ళ చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 143 మున్సిపాలిటీ లు ఉండగా హుజురాబాద్ మొదటి స్థానంలో ఉండడడం గర్వనీయం. మున్సిపాలిటీ లోని 30 వార్డుల్లో 8917 నివాసాలు ఉండగా రూ.2 కోట్ల 64 లక్షల బకాయిలు ఉన్నాయి. గత రెండు నెలల క్రితం బదిలీ పై వచ్చిన సమ్మయ్య చొరవతో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టి 100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయడం లో సఫలీకృతం అయ్యారు. 8917 నివాసాల కు గాను రూ.2 కోట్ల 64 లక్షలు వసూళ్ళు అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా పోలీస్ శాఖ నుండి రూ.5 లక్షల 41 వేలు, కోర్టు బిల్డింగ్ ల ద్వారా రూ.3 లక్షల 80 వేలు, ఎంపిడివో కార్యాలయం ద్వారా రూ.1 లక్షల18 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రూ.1 లక్ష 18 వేలు, చెల్లింపు లు జరిగాయి. వంద శాతం పన్నులు వసూళ్ళు జరిగిందున, 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశం ఉందని కమిషనర్ సమ్మయ్య తెలిపారు. పట్టణ ప్రజలు 100 శాతం పన్నులు చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించినందున కృతజ్ఞతలు తెలిపారు.



## పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్యటనను విజయవంతం చేయండి: గంగుల కమలాకర్

కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే):ఈనెల 23వ తేదీన కరీంనగర్లో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన కాంపు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ కు ఈనెల 23వ తేదీన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరియు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సమావేశానికి హాజరు కానున్నారని.ఇదే సమావేశంలో ఏప్రిల్ 27వ తేదీన జరిగే బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు వారు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు.కావున నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు జివి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు,బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు,జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ కార్పొరేటర్లు,మాజీసర్పంచ్లు, మాజీ ఎంపిటీసీలు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇంచార్జ్ లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుల ఆమోదంతో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

జమ్మికుంట మార్చ్ 19 (వాయిస్ టుడే): బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆద్వర్యంలో మోత్కులగూడెం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీ చౌరస్తాలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపుకు కృషి చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, బాధ్యతలు చేపట్టగానే 4ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. బీసీ రిజర్వేషన్లు 37శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తన జన్మదినం సందర్భంగా గంగాధర వివేకానంద స్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన విద్యార్థిని ప్రణిత

వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 19 : మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ గారి చిన్న కుమార్తె ప్రణిత జన్మదినం పురస్కరించుకొని తమ సహచర విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ సంతోష్ కుమార్ గారు ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం బాగుందని పర్యావరణ పరిరక్షణ కోసం అందరు మొక్కలు నాటాలని అలాగే మా స్నేహితుల జన్మదినం సందర్భంగా కూడా మొక్కలు నాటలని చెప్పాను వారు కూడా మొక్కలు నాటి పర్యవరానికి తమ వంతుగా తోడ్పడుతామని తెలియజేశారు.



## కరీంనగర్ బల్దియాపై కాషాయ జెండా ఎగురవేద్దాం..

### కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ రూపు రేఖలు మారాయి.

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, మార్చి19 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగర వేసేందుకు సిద్ధం కావాలని,ఆ లక్ష్యంతో కార్పొరేషన్ లోని బిజెపి శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి కరీంనగర్ ముఖ్యనేతల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నగర అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో జరిగిందని,పట్టణ ముఖచిత్రం మార్చడానికి కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతోనే స్మార్ట్ సిటీ నిధులు వచ్చాయని, కరీంనగర్లో అమృత్ పథకం కింద 24 గంటల మంచినీటి సదుపాయాన్ని తీసుకువచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వందేనన్నారు. కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ ప్రజలకు ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్య విముక్తి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని,కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి, వందల కోట్ల నిధులు అందించి నేడు పట్టణ ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని,ఇన్నేళ్లుగా కరీంనగర్లో జరిగిన అభివృద్ధి మోడీ ప్రభుత్వ నిధులతోనేన్న విషయం నగర ప్రజలందరికీ అర్థమైందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, నగరపాలక సంస్థపై కాషాయం జెండా ఎగరవేయడానికి తాజా మాజీ కార్పొరేటర్లు,పార్టీ శ్రేణులందరూ తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగాపిలుపునిచ్చారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురవేస్తే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సారధ్యంలో నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అందుకే ఆ దిశలో భవిష్యత్తు కార్యాచరణ కోసం 21న కరీంనగర్లో ముఖ్యమైన సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు,డి.శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్,కరీంనగర్ నగర జోన్ బాధ్యులు,అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుల పర్యటన

### కరీంనగర్ వాసవి క్లబ్ అధ్యక్షతలో ఘనంగా 'సప్తవర్ణం' కార్యక్రమాల ఆవిష్కరణ

కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే): అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుడు వాసవియన్ డైమండ్ స్టార్ ఇరుకుల్ల రామకృష్ణ అధికార పర్యటనలో భాగంగా కరీంనగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రవేశపెట్టిన 'సప్తవర్ణం' కార్యక్రమాలను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు,వేణు గోపాల స్వామి దేవాలయం కొదురుపాకలో ప్రజల వినియోగం కోసం నీటి ట్యాంక్ విరాళంగా అందజేశారు. అలాగే, మానసిక వికలాంగులకు ఆర్థిక సహాయం చేసారు. ఉచిత మధుమేహ పరీక్షా శిబిరం నిర్వహించడం ద్వారా ప్రజలకు ఉపయోగకరమైన సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో రేణికుంట్ల శ్రీనివాస్, జైన అర్చన, జంధ్యం మాధవి,ఎల్లంకి ప్రదీప్, జంధ్యం మధూకర్, పాత రాధాకిషన్, ఆకినపెల్లి నాగరాజు,జిల్లా వేణుగోపాల్,సామ లక్ష్మణ్, ఎలగందుల సౌమ్య, సూర గీత,మాడిశెట్టి ఉమాదేవి, పాల్గొన్నారు.







## కరీంనగర్‌కు చేరుకున్న గోదారి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర

కరీంనగర్, మార్చి 19 (వాయిస్ టుడే): రామగుండం మాజీ ఎంఎల్ఏ కోరుకంటి చందర్ తలపెట్టిన గోదారి తల్లి కన్నీటి గోస మహా పాదయాత్రకు కరీంనగర్ పట్టణంలో ఘన స్వాగతం లభించింది.గోదావరిఖని నుండి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరుకు పాదయాత్ర ప్రారంభించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కరీంనగర్ చేరుకున్న సందర్భంగా వారికి స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొన్న బిఅర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, బిఅర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ పాల్గొన్నారు.

## వీణవంక పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వొరేం శ్రీనివాస్ ఎన్నిక



వీణవంక మార్చ్ 19 (వాయిస్ టుడే ): వీణవంక మండల కేంద్రానికి చెందిన వొరేం శ్రీనివాస్ తండ్రి పద్మయ్య గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా అహర్నిశలు కృషిచేసి పార్టీ మనుగడ కోసం పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి వారి ఆధ్వర్యంలో వీణవంకలో గ్రామ శాఖ అధ్యక్షునిగా వొరేం శ్రీనివాసుని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వొరేం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన నియమకానికి కృషిచేసిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు ఒడితల ప్రణవ్ బాబు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ కొరకు వాహర్నిశలు కష్టపడుతూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడతానని తెలిపారు.



## ఎస్ఎస్ రావుకు ఘనంగా సన్మానం

కోదాడ ,మార్చ్19 (వాయిస్ టుడే ప్రతినిధి ) కోదాడలోని సయ్యద్ జమాల్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఎస్ఎస్ రావుకు ఘనంగా సన్మానం జరిగింది.ఇటీవలి కాలంలో కోదాడ వాసవి క్లబ్ అధ్యక్షులు గా ఏకగ్రీవం గా ఎన్నిక అయిన సేకు శ్రీనివాస రావు ను కళాశాల చైర్మన్ సయ్యద్ జాఫర్ శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ 35 సంవత్సరాలు గా యస్ యస్ రావు తనకు మంచి మిత్రుడని, అప్పటినుండే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వాడని,ఇంకా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి క్లబ్ కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యస్. శ్రీనివాస రావు,అధ్యాపకులు యస్. కె సైదులు, జి.నరసింహారావు, డి.శ్రీను, డి.మట్టపల్లి, కె.శరభా రెడ్డి,బి.రఘురాం పాల్గొన్నారు.

## అంకెల గారడిగా బడ్జెట్...



### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట: మార్చి 19(వాయిస్ టుడే ప్రతినిధి) శాసనసభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన304965 కోట్ల బడ్జెట్ అంకెల గారడి గా ఉంది అన్నారు. గతం కన్నా బడ్జెట్ నిధులు పెంచారు తప్ప ప్రాధాన్యత రంగాలను విస్మరించారు. బడ్జెట్ ప్రాధాన్యత క్రమంలో కేటాయించాలి. కేటాయించిన ప్రతి రూపాయి ఖర్చు చేయాలి. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు లేవు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతాంగానికి సబ్సిడీకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. మూసి ఆధునీకరణకు ప్రాధాన్యత ఇవ్వలేదు. విద్య, వైద్య రంగాలకు నిధులు స్వల్పంగా పెంచారు. బడ్జెట్ లో చేతి వృత్తిదారులకు కేటాయింపులు విస్మరించారు. గొర్రెల కాపరులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దళితుల సంక్షేమానికి తాగిన ప్రాధాన్యత ఇవ్వలేదు.

## విద్య వైద్య రంగాలకు కేటాయింపులు పెరగలేదు

### బడుగుల సైదులు, ఆర్థిక సామాజిక విశ్లేషకులు, కోదాడ



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-26.. మొత్తం బడ్జెట్ 304965 కోట్లు, గత బడ్జెట్ కంటే 5 శాతం పెరుగుదల, వాస్తవంగా ధరలు పెరుగుదల ద్రవయోల్బణం రేటు లెక్కలోకి తీసుకుంటే గత బడ్జెట్ కంటే పెరిగినట్లు కాదు.... విద్యారంగానికి 7.57 శాతం 23108 కోట్లుగా, వైద్యం ఆరోగ్య రంగానికి 4 శాతం 12393 కోట్లు కేటాయించడం జరిగింది. దేశం మొత్తం మీద సగటున విద్యారంగానికి 14 శాతం నిధులు కేటాయించడం జరుగుతున్న తరుణంలో మన రాష్ట్రంలో 8 శాతం మించి కేటాయింపులు జరగకపోవడం వలన నిజమైన ప్రజాసంక్షేమం, మానవ వనరుల అభివృద్ధి సాధ్యపడదు . బడ్జెట్లో విద్యా వైద్య రంగాలకు కేటాయింపులు పెంచినట్లయితే బాగుండేది. ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా, రాష్ట్రంలో విద్యావేత్తలు, వివిధ స్వచ్ఛంద సామాజిక సంఘాలు డిమాండ్ చేసినట్లుగా విద్యకు 15 శాతం కేటాయింపులు జరిగితే ప్రభుత్వ రంగంలో నాణ్యమైన సమాన విద్య పేదలందరికీ దక్కేది. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూలు బడ్జెట్ 2900 కోట్లు కేటాయింపులు సంవత్సర కాలంలో వాస్తవంగా వ్యయం జరిగితే కొంతమేరకు విద్యా పురోగతి సాధ్యం.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా అందరూ పక్షులను సంరక్షించాలి

## పక్షి రాజ అనంతుల రమేష్

కరీంనగర్,మార్చి19 (వాయిస్ టుడే): పారిశ్రామీకరణ మానవాళికి మేలు చేసే పిచ్చుక జాతి కాలుష్యం కాటుకు నేలరాలుతున్నాయి అని పక్షి సంరక్షకుడు అనంతుల రమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పంట పొలాల్లో, ఇంటి పెరట్లో,ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసే పిచ్చుక జాతి కాలుష్యం కాటుకు కనుమరుగవుతున్నాయి. పంటపోలాల్లో విచ్చలవిడిగా పురుగుమందుల వాడకం . చెట్ల నరికివేత ఇందన కాలుష్యం, వాహనాల రద్ధి, సెల్ ఫోన్ వాడకం పెరిగిపోవడం.సెల్ ఫోన్ టవర్ ల వల్ల వచ్చే తరంగాల రెడియేషన్‌తో పిట్టలు నెలరాలుతున్నాయి. పిచ్చుక జాతి మనుగడకు. ప్రతి ఒక్కరూ నడుము కట్టాలి.అంతరించి పోతున్న ఊర పిచ్చుక జాతిని కాపాడాలని సంకల్పంతో మా ఇంటిలో పిచ్చుకల కోసం పల్లెటూరు వాతావరణాన్ని కల్పించాను అన్నారు. మట్టి పాత్రలో తాగడానికి గుక్కెడు నీళ్లు. ఆన్ లైన్ లో ఖరీదు చేసిన బర్డ్ ఫీడర్లలో తినడానికి గుప్పెడు దాన్యపు గింజలు ఏర్పాటు చేయడంతో పాటు రేడిమెడ్ గూళ్లు ఏర్పాటు చేశాను.ఒకప్పుడు పదుల సంఖ్యలో వచ్చే పిచ్చుకలసంఖ్య రోజు రోజుకు పెరగడంతో చాలా సంతోషంగా ఉంది. ఉదయం లేవగానే వాటి కిలకిల రాగాలతో ఇల్లు సందడిగా మారుతుంది. మనసు ప్రశాంతంగాను, ఉల్లాసంగాను ఉంటుంది. పిచ్చుకలు అడవిలో నాలుగైదేళ్లు బతుకుతాయి. పట్టణాల్లో చెప్పలేం! ఎందుకంటే ఎవరి గింజల్ని వాళ్లు వెతుక్కోడానికి పరుగులు తీస్తున్న తరుణంలో పిచ్చుకల కోసం ఇంటి ఎదుట కంకులు వేలాడదీసేవాళ్లెవరు? మట్టి పాత్రలో నీళ్లు పెట్టేవాళ్లెవరు? అందుకే.పెంకుటిళ్ల మాదిరిగానే వాటి ఆయుష్షు అర్ధంతరంగా తీరిపోతోంది. సుమారు ఇరవయేళ్ల వెనక్కి వెళ్తే. మన ఇల్లు, పెరట్లో కిచకిచమంటూ ఆహ్లాదకర శబ్దాలతో సందడి చేస్తూ ఆట పట్టించేవి పిచ్చుకలు. మానవ జీవితాల్లో మమేకమై గ్రామాలు, పట్టణాలు.ఇలా ఎక్కడపడితే అక్కడ కనిపించేవి. నేడు ఆ పరిస్థితి లేదు. పిచ్చుకలు క్రమంగా అంతరించిపోతున్నాయి. పర్యావరణానికి మేలుచేసే ఈ పక్షిజాతి కనుమరుగు కావడంతో జీవవైవిధ్యం దెబ్బతింటోందని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.జీవనశైలిలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు ఊరపిచ్చుక లపై బ్రహ్మాస్త్రంగా మారుతున్నాయి.పిచ్చుకలు అంతరించి పోవడానికి నిపుణులు పలు కారణాలు వెల్లడిస్తున్నారు. నానాటికీ పెరిగిపోతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వాటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. సెల్ ఫోన్ టవర్ల ద్వారా విడుదలయ్యే రేడియేషన్ తో పిచ్చుకలు ప్రాణాలొదులుతున్నాయి.అంతరిస్తున్న పల్లెదనం,



మాయమైన ఇంటి పెరటి, పెరిగిపోతున్న పట్టణీకరణ , నగరీకరణతో పిచ్చుకలు గూళ్లు పెట్టుకోవడానికి అవకాశం లేకపోవడం.వంట పొలాల్లో పురుగు నివారణకు వినియోగిస్తున్న విషపూరిత రసాయన మందులు సైతంపిచ్చుకల ప్రాణాలు హరిస్తున్నాయి.

రసాయనాలతో మిలితం చేసిన పండ్లు, ఆహారధాన్యాల ఉత్పత్తి తదితర జీవన శైలిలో వస్తున్న పెను మార్పులు పిచ్చుకల జీనవం దయనీయంగా మారుతోంది. ఆధునాతన కాంక్రీట్ కట్టడాలతో పిచ్చుక గూళ్ల నిర్మాణం తగ్గిపోతుంది.పిచ్చుక జాతిని కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేస్తూ ప్రభుత్వం తపాలా బిళ్ల కూడా విడుదల చేసింది. ఈ స్టాంప్పై పిచ్చుక ఫొటో ముద్రించి పిచ్చుకజాతిని గౌరవించింది. అంతేకాకుండా ఎన్ఎఫ్ఎస్ గుజరాత్ రాష్ట్రంలో మార్చి 2011 నుంచి పిచ్చుక అవార్డులు ఇస్తోంది. చిన్నగా బొద్దుగా ఉండే పిచ్చుకల కిచకిచల శబ్దాలే సపరేటు. గింజలు, చిన్నచిన్న కీటకాలే వీటికి ఆహారం. ఊర పిచ్చుక గూళ్లు చూడ్డానికి అందంగా, చూడముచ్చటగా ఉంటాయి. ఆడపిచ్చుకలు గుడ్లు పెట్టే ముందు మగ పిచ్చుకలు గడ్డి పొరకలతో అందంగా గూళ్లు తయారు చేసుకుంటాయి. వీటిలో ఆడపిచ్చుకలు గుడ్లు పెట్టి 11 నుంచి 14 రోజుల వరకు పొదిగి పిల్లలు చేస్తాయి. చేస్తాయి.ఏడాదికి రెండుసార్లు పిచ్చుకలు పొదుగుతాయి.అయితే పిల్లల సంరక్షణ మగపిచ్చుకలు చూసుకుంటాయి.పిచ్చుకలను కాపాడు కోకుంటే భవిష్యత్లోఇంటర్ నెట్ లో, పాఠ్య పుస్తకాలల్లో మాత్రమే ఊర పిచ్చుకలను చూడాల్సిన పరిస్థితి రాబోతుందని పక్షిప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిచ్చుకలకు సంరక్షణ కల్పించకుంటే అరుదైన పక్షుల జాబితాలో చేరే ప్రమాదం కూడా ఉంది. ఊర పిచ్చుకలు సంచరిస్తున్న నివాసాల్లో ధాన్యం వేయడం, కిటికీలు, డాబాలపై కృత్రిమ పిచ్చుకగూళ్ల తయారు చేయడం తదితర వాటితో పిచ్చుకలను కాపాడాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.ప్రతిఒక్కరూ కృషి చేయాలి.పిచ్చుకల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి. పిచ్చుకలతో సమాజానికి ఎంతోమేలు జరుగుతుంది. మన ఇంటి చుట్టూ ఉన్న పిచ్చుకలను కాపాడుకోవాలి.వాటి మనుగడుకు అవసరమైన గూళ్లు,ఆహారం,నీరు ఇంటి పరిసరాల్లో అందుబాటులో ఉంచాలి అన్నారు. పిచ్చుకలు ఒకనాడు పంటచేలల్లో,పల్లె ముంగిళ్లలో,ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి.నాడు గ్రామాలలోని ఇండ్ల ముంగిట ఇవి గుంపులుగుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగిరిపోవడం వంటి దృశ్యాలు సందడిగా చూడముచ్చటగా ఉండేవి. ఇవి దిగుడు బావులలోకి వేలాడుతూ చెట్లపై కట్టుకున్న గూళ్లు చాలా అద్భుతంగా ఉండేవి. ఇవి పూరిళ్ల చూరులలో గూళ్లు కట్టుకొని జనావాసాలతో మమేకమై ఉండేవి. మానవుడు పెంచుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం వీటి మనుగడకు శాపంగా మారింది.సెల్ ఫోన్ టవర్ తరంగాల రేడియేషన్, కాలుష్యం కారణంగా ఇవి ప్రకృతి నుంచి కనుమరుగవుతున్నాయి. జనావాసాలతో మమేకమై జీవిస్తున్న వీటి విషయాలలో ఇవి మెత్తని పీచు వంటి వాటితో గూడు కట్టుకోవడంతో పాటు ఆ గూడులో గుడ్లను పొదగడం,నోటీతో ఆహారాన్ని తెచ్చి తన పిల్లలకు అందిస్తుంటాయి. ఆ పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరేంత వరకు జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉండే దృశ్యాలు మనకు తరచూ కనిస్తూనే ఉంటాయి. పిచ్చుకలను గుర్తించిన ప్రపంచ దేశాలు ప్రతీ యేడాది మార్చి 20వ తేదిని ప్రపంచ పిచ్చుకల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయి.ఈ పిచ్చుకల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా బిళ్లను కూడా విడుదల చేసింది. జనావాసాల మధ్య నివసిస్తున్న పిచ్చుకల మనుగడకు ప్రమాధ ఏర్పడితే అది మానవ మనుగడకు ఎందుకు ప్రమాదం కాదని గుర్తించిన ప్రపంచ దేశాలు ప్రపంచ పిచ్చుకల దినోత్సవంను నాడు పిచ్చుకల మనుగడకు అవసరమైన ప్రాధాన్యత అంశాపై చర్చించి అందుకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నారు.

## పీజీ ఫలితాల్లో తెలంగాణ టాపర్‌గా సామంతుల కావ్య



ఆసిఫాబాద్ జిల్లా, కాగజ్‌నగర్, వాయిస్ టుడే : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో నివసిస్తున్న సామంతుల కావ్య పీజీ ఫలితాల్లో తెలంగాణ టాపర్‌గా నిలిచింది. గాంధీ మెడికల్ కాలేజీలో పీజీ పూర్తి చేసిన ఆమె ఎండీ అనస్థీషియా పరీక్షల్లో 622 గ్రేస్ మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.కావ్య తండ్రి సామంతుల శ్రీనివాస్ ఆర్టీసీ లో ఉద్యోగం చేస్తుండగా, తల్లి రాణి గృహిణి. వారి పెద్ద కుమార్తె నవ్య కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధించి, అప్పటి మంత్రి హరీష్ రావు చేతులమీదుగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగంలో చేరింది.తెలంగాణ టాపర్‌గా నిలిచిన కావ్యను కాలనీవాసులు, మిత్రులు ఘనంగా అభినందించారు.

## అందరికీ ఆమోదయోగ్యమైన రాష్ట్ర బడ్జెట్



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరికీ ఆమోదయోగ్యమైనదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన బడ్జెట్ లో ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానన్నారు. మైనార్టీ శాఖకు 3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 17169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు, మూడు లక్షల నాలుగు వేల 965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 24439 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు 12,393 కోట్లు, విద్య రంగానికి 28108 కోట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 27373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నామన్నారు. పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలుకు దాదాపుగా రూ.56084 వేల కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తునట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.43 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. విద్యుత్ శాఖకు రూ.21221 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.12393 వేల కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు.



## జిల్లా కోర్టుకు నూతన ఏపీపీ ఎంపిక

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 19: కామారెడ్డి జిల్లా కోర్టు ఏపీపీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా దేవుని సూరప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు కైలాస శ్రీనివాస్ రావు, సీనియర్ న్యాయవాదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, రాజాగౌడ్, వలపిశెట్టి లక్ష్మీరాజం, దోమకొండ శ్రీనివాస్, అడ్వకేట్ కిరణ్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## హత్య కేసును త్వరలో చేదిస్తాం

### మల్టీ జోన్ 2 ఐజిపి సత్యనారాయణ

సూర్యాపేట, మార్చి19( వాయిస్ టుడే ప్రతినిధి): నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఇటీవల హత్యకు గురైన మాజీ సర్పంచ్ చక్రయ్య గౌడ్ ను హత్య కేసును త్వరలో చేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్ 2 ఐజిపి సత్యనారాయణ చెప్పారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటుంబంతో ఐజి సత్యనారాయణ, ఎస్పీ నరసింహ లు బుధవారం మాట్లాడారు.

గ్రామంలో పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ మిర్యాల గ్రామం మాజీ సర్పంచ్ హత్యలో సొంత బంధువుల హస్తం ఉన్నట్లు గుర్తించాం అని అన్నారు. హత్యలో సొంత అల్లుళ్ళే ప్రాధాన పాత్ర పోషించారునీ, ఈ కేసును సీరియస్ గా తీసుకున్నాం అని ఇంకా పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందనీ వివరించారు. హత్యలో పాత్ర ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టం అని స్పష్టం చేశారు. ఇప్పటికే 9 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాం అని వెల్లడించారు. జిల్లా ఎస్పీ నరసింహ పర్యవేక్షణలో 5 ప్రత్యేక టీములను ఏర్పాటు చేసాం అని తెలిపారు. కేసుని త్వరలోనే చేదిస్తామని స్పష్టం చేశారు. అనుమానితులు అక్రమ భూ సెటిల్మెంట్లు చేస్తునట్లు గుర్తించాం అని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. హత్య విషయంలో అజాగ్రత్తగా ఉన్న అధికారులకు మెమోలు జారీ చేస్తాం అని, రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో సున్నితమైన గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చూస్తున్నట్లు ఐ జి సత్యనారాయణ వివరించారు. ఇంకా ఐజి తో పాటు సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, డిఎస్పి జి. రవి, సిఐలు,ఎస్సైలు ఉన్నారు.

## గీ బడ్జెట్‌తో గీత కార్మికుల సంక్షేమం ఎలా చేపడుతారు? : కల్లు గీత కార్మిక సంఘం

హైదరాబాద్, మార్చ్19: ( వాయిస్ టుడే ప్రతినిధి.) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారనీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. వీటితో సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్ కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారు. నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు, యువతి యువకులకు ఉపాధి, రుణాలు, ఎక్స్‌గ్రేషియా తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్ కు కనీసం 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము.గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని వెంకటరమణ, వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

